




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 116 | కర్నూలు | బుధవారం 21 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు

**పెరిగిన పంటల దిగుడి...ధరలపై ప్రభావం**
**రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ**
**లిక్కర్ స్కామ్‌పై మాట్లాడకండి**
**కేబినెట్ భేటీలో సిఎం చంద్రబాబు సూచన**









అమరావతి,మే20 (శ్రీచక్ర) రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ- ఏర్పాటు- చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోని వ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాటాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ- మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. -టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

**ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ**
**సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం**



న్యూఢిల్లీ,మే20(శ్రీచక్ర) వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరపున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు.

# సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?: జగన్



అమరావతి:(శ్రీచక్ర) టిడిపికి బలం లేకున్నా ఉప ఎన్నికల్లో గెలిచినట్టు ప్రకటించుకుంటున్నారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. నరసరావుపేట, కారంపూడిలో గెలిచామని ప్రకటించుకున్నారని అన్నారు. ఈ సందర్భ ంగా జగన్ మీడి యాతో మాట్లాడ ుతూ..కుప్పం మొదలు ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితని, రామగిరి ఉప ఎన్ని కలో అరాచకాలకు అంతు లేదని మండిపడ్డారు. సిఎం స్థానంలో అక్రమాలను ప్రోత్సహించడం సమంజసమా?నని జగన్ ప్రశ్నించారు. పోలీసులను పెట్టి వైఎస్‌ఆర్ సిపి సభ్యులను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యలమంచిలిలో తమ పార్టీ గట్టిగా నిలబడి గెలిచామని చెప్పారు. ఏ ప్రభుత్వంపైనైనా వ్యతిరేకత రావాలంటే సమయం పడుతుందని, కూటమి ప్రభుత్వంపై నెలల్లోనే విపరీతమైన వ్యతిరేకత ఉందని తెలియజేశారు. తనకన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు హామి ఇచ్చారని, జగన్ ఇచ్చేవన్నీ ఇస్తాను, అంతకంటే ఎక్కువ ఇస్తానన్నారని పేర్కొన్నారు.కానీ వాటన్నింటినీ తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. "మన ప్రభుత్వంలో మేనిఫెస్టోతో గడప గడపకూ కార్యక్రమం కింద ప్రతి ఇంటికి వెళ్లాము. మనం చేసిన మంచి ఎక్కడికీ పోదు." అని అన్నారు. 10 శాతం ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రభుత్వాన్ని ఫుట్బాల్ లా తంతారని ధ్వజమెత్తారు. హామీల అమలుపై గట్టిగా నిలదీస్తారనే భయం వారికి ఉందని, మాట ఇవ్వడమంటే వెన్ను పోటని బాబు నిరూపించారని విమర్శించారు. పేదవాడి వైద్యం గురించి ఆలోచించే పరిస్థితి లేదని, ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని చెప్పారు. రూ.3600 కోట్లు పెండింగ్ లో పెట్టారని, ఆరోగ్య ఆసరాలను పూర్తిగా ఎత్తివేశారని అన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 500 ఎకరాలు



**అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటు**
**ఏలూరులో బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ**
**రాజమండ్రిలో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ ప్రధాన కేంద్రం**
**సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం**
**కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

అమరావతి,మే20 (శ్రీచక్ర ):భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 500 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటు జరగనుందని, బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏలూరులో ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. టూరిజం పాలసికి లోబడి కొన్ని ప్రాజెక్ట్‌లు వస్తాయని, వైజాగ్ త్వరలో అద్భుత నగరం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం ఏపీ మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ భేటీ- అనంతరం నిర్ణయాలను మంత్రులు పార్థసారథి, నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... 'కూటమి ప్రభుత్వం లక్ష్యం ఐదేళ్ల కాలంలో 20 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వడం. ఎస్ఐపీబీ సమావేశం తీస్కున్న నిర్ణయాలను క్యాబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసికి లోబడి కొన్ని ప్రాజెక్ట్‌లు వస్తాయి వైజాగ్ త్వరలో అద్భుత నగరం అవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 500 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరి అనేక సౌకర్యాలు ఉంటాయి. అమరావతిలో లా యూనివర్సిటీ- ఏర్పాటు- జరగనుంది. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ- ఏలూరులో ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమండ్రిలో ఏర్పాటు- చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం. త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం అని వెల్లడించారు. వివిధ పర్యాటక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం.. టూరిజం పాలసీకి అనుగుణంగానే వీరికి ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు.డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతిఇచ్చారు. ప్రాజెక్టు వయబిలిటి దృష్టిలో ఉంచుకొని తిరిగి 500 ఎకరాలు కేటాయింపు ఉంటుందన్నారు

# కర్నూలు-విజయవాడ మధ్య జులై 2 నుండి విమాన సర్వీసు ప్రారంభం.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్



కర్నూలు, మే 20 (శ్రీచక్ర): కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభివృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించినట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టి.జి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# సంపాదకీయం

## ఎంబసీ నుంచే పాకీ పనులు

రాయబార కార్యాలయం పేరుతో పాక్ చేసిన పాకీ పనులు అన్నీఇన్నీకావు. భారత్‌లోని ఈ రాయబార కార్యాలయాన్నే ఒక గూఢచర్య హబ్‌గా పాక్ వాడేసింది. తన కార్యకాలాపాలన్నీ ఇక్కడి నుంచే నిర్వహించసాగింది. భారతదేశం–పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత దేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. భారత నిఘా సంస్థలు హర్యానాలో ఒక మహిళా యూట్యూబర్, ఒక కళాశాల విద్యార్థిని అరెస్టు చేసి, ఒక గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించాయి. ఇద్దరూ పాకిస్తాన్ ఇంటర్–సర్వీసెస్ ఇంటెలిజెన్స్ కు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రధాన నిందితురాలు జ్యోతి మల్హోత్రా అలియాస్ జ్యోతి రాణిని హిసార్‌లో అరెస్టు చేశారు. ఆమె 3,77,000 కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లతో “ట్రావెల్ విత్ జో’’ అనే యూట్యూబ్ ట్రావెల్ వ్లాగ్‌ను నడుపుతోంది. 2023లో ట్రావెల్ కంటెంట్ క్రియేషన్ ముసుగులో జ్యోతి పాకిస్తాన్‌ను సందర్శించిందని, కానీ పాకిస్తాన్ హైకమిషన్ అధికారి అహ్సన్–ఉర్–రహీం అలియాస్ డానిష్‌తో పరిచయంతో ఆమె తప్పుదారిలో నడిచినట్లు సమాచారం. అతనే ఆమెకు పీఐఓ కార్యకర్తలతో పరిచయం చేసినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. డానిష్‌ను గతంలో భారతదేశం నుండి బహిష్కరించారు. గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడినందుకు పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించారు. కాగా జ్యోతి పాకిస్తాన్‌కు ఆమె అనేకసార్లు వెళ్ళిన సమయంలో పాకిస్తాన్ నిఘా అధికారులను కలుసుకుని, భారత సైనిక స్థావరాలు, కదలికలపై సున్నితమైన సమాచారాన్ని వారికి అందించడం ప్రారంభించిందని తెలుస్తోంది. జ్యోతి మల్హోత్ర కమ్యూనికేషన్‌ను నిర్వహించడానికి వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించిందని, గుర్తింపును నివారించడానికి తన ఫోన్‌లో నకిలీ పేర్లతో పీఐఓ పరిచయాలను కూడా నిల్వ చేసిందని ఆరోపించారు. ఆపాకిస్తాన్ పర్యటనకు సంబంధించిన వీడియోలు ఆమె యూట్యూబ్ ఛానెల్‌లో అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న పాకిస్తానీ గూఢచారుల అరెస్టుల సంఖ్య ప్రస్తుతం తీవ్ర చర్చణీయాంశంగా మారింది. ఇప్పటి వరకూ పాకిస్తానీ గూఢచారులు 14 మందిని కేంద్ర రక్షణా దళం అరెస్ట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ సైనిక ఉద్రిక్తతల తరువాత అనుమానిత పాకిస్తానీ గూఢచారుల పై ఖటిన చర్యలు తీసుకుంటున్న కేంద్రం ఉపక్రమించింది. పాకిస్తాన్ తరపున గూఢచర్యం చేయడం, భారత సైనిక సమాచారాన్ని పాకిస్తాన్ అధికారులకు చేరవేయడం వంటి ఆరోపణలపై మూడు రాష్ట్రాల నుంచి మొత్తం14 మందిని అరెస్టు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ 14 మంది గూఢచారులు హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌కి చెందిన వారికిగా గుర్తించారు. గూఢచర్యానికి హబ్‌గా ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం మారడం మరో విశేషం. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశంలో పట్టుబడిన పాకిస్తానీ గూఢచారులందరిలో, చాలా మందికి పాకిస్తాన్ రాయబార కార్యాలయంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రాయబార కార్యాలయం పేరుతో భారత్‌లో ఒక గూఢచర్య హబ్‌ను పాక్ ఏర్పాటు చేసి, తన కార్యకాలాపాలు నిర్వహించసాగింది. భారతదేశం–పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత భారతదేశంలో అరెస్టయిన గూఢచారులలో ఎక్కువ మంది న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాత గూఢచారులుగా మారినట్లు గుర్తించారు. పాకిస్తాన్ వీసా, పాకిస్తాన్ పౌరసత్వం, డబ్బు సులభంగా లభిస్తాయని హామీ ఇవ్వడంతో గూఢచర్యానికి నిందితులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. పాకిస్తాన్ ఐఎస్ఐ నిఘా వర్గాలకు చేరవేసిన సమాచారం, ఉగ్రవాదులతో సంబంధాలు, నగదు లావాదేవీలు సహా పహల్గామ్ ఉగ్రదాడి కోణాల్లో గూఢచర్యానికి పాల్పడిన వారిని దర్యాప్తు సంస్థలు పలు కోణాల్లో ప్రశ్నిస్తున్నారు. హర్యానాలోని హిసార్‌కు చెందిన యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా, పాకిస్తాన్ వీసా, పాక్ స్పాన్సర్ చేసిన ట్రిప్పులు డబ్బుతో ఆకర్షితురాలై పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని ఉద్యోగి డానిష్‌తో పరిచయం ఏర్పడింది. భారతదేశ రహస్య సమాచారాన్ని పాకిస్తాన్‌కు పంపారని, తన ట్రావెల్ బ్లాగులు, వీడియోల ద్వారా పాకిస్తాన్‌కు సమాచారాన్ని చేరవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దేవిందర్ సింగ్ ? హర్యానాలోని కైతాల్ నుంచి అరెస్టు. పాకిస్తాన్ రాయబార కార్యాలయ సిబ్బంది డబ్బుతోపాటు అందమైన అమ్మాయిలను కలవడం వంటి ఆఫర్లతో ఆకర్షించబడ్డాడు. పాకిస్తాన్ కు మతపరమైన పర్యటన సందర్భంగా హనీట్రాప్ బాధితుడు ఇతడు. భారత సైనిక స్థావరాల గురించి సమాచారాన్ని పాకిస్తాన్ కు పంపినట్లు ఆరోపణలు వచ్చాయి. షాజాద్ ? యూపీలోని మొరాదాబాద్ నుంచి అరెస్టు. పీఐఓ ఏజెంట్ల ద్వారా పాక్ ఎంబసీ అధికారులతో పరిచయం. వ్యాపారవేత్త ముసుగులో సులభమైన అందించే మధ్యవర్తి ఇతడు. గజాలా– ఆమె పంజాబ్‌లోని . పాక్ రాయబార కార్యాలయ అధికారి డానిష్ సూచనల మేరకు పాక్ వీసా కోరుకునే వ్యక్తులను గూఢచర్యం చేయడానికి ప్రేరేపించాడు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి: కలెక్టర్ చదలవాడ నాగరాణి





నరసాపురం: మే 20, శ్రీ చక్ర స్వయం సహాయక సంఘాల మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారుమంగళవారం నరసాపురం మండలం పలు గ్రామాలలో స్వయం సహాయక గ్రూపులు నిర్వహిస్తున్న యూనిట్లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణేశ్వరం గ్రామంలో పిండి వంటలు స్వీట్లు తయారు చేసి యూనిట్, సార్వ గ్రామంలో మినీ డైరీ యూనిట్, తూర్పుతాళ్లలో ఫ్లోర్ మిల్లు పచ్చళ్ళు తయారు చేసే యూనిట్, చామకూరి పాలెం లో డొక్క తాడు పరిశ్రమను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి, యూనిట్ నడిపే వారి సభ్యులతో మాట్లాడారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మీ పిల్లలు ఏమి చదువుతున్నారు, ఏమి పనులు చేస్తారని ఆరా తీశారు. మీరు తయారు ఐటమ్స్, మార్కెట్ ఏ విధముగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనిట్ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. స్వశక్తితో నిలబడేందుకు బ్యాంకు రుణాలు బ్యాంకు లింకేజీ సి ఐ ఎఫ్, స్త్రీ నిధి, పీఎం ఈజీ ఏపీ, తదితర ప్రభుత్వ బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ దాసిరాజు, డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తాహసిల్దార్ అయితం సత్యనారాయణ, ఏపిఎం నాగభూషణం నాయుడు, సీసీలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల మరమ్మత్తు పనులను సత్వరమే పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





నరసాపురం మే 20( శ్రీ చక్ర)మంగళవారం నరసాపురం పట్టణంలో ఎన్టీఆర్ కాలనీలో సాంఘిక సంక్షేమ బాలికలు, బీసీ సంక్షేమ బాలికల వసతి గృహాలు మరియు చలవపేట బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికగా తనిఖీ చేశారు. జరుగుచున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాల మరమ్మత్తు పనులతోపాటు త్రాగునీరు, టాయిలెట్స్, మరియు డ్రైనేజీ సదుపాయలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య అక్కడ జరుగుచున్న పనుల ప్రగతి గురించి జిల్లా లెక్టరుకు వివరించారు. వసతి గృహాల మరమ్మత్తు పనులకు సంబంధించి 18 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి స్లాబ్ లీకెజీలు, టాయిలెట్స్, డ్రైనేజీ మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని, మిగతా పనులు త్వరలో పూర్తి చేయడం జరుగుతుం దని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిగిలిన పనులు కూడా సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలో ఆర్డిఓ దాసిరాజు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, తహసిల్దార్ అయితం సత్యనారాయణ, హాస్టల్ వార్డెన్లు, తదితరులు ఉన్నారు.

# గెలుపే ధ్యేయంగా పనిచేయాలి..

**కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది**
**సమిష్టి కృషితో నియోజకవర్గంలో తెదేపాజండా ఎగరవేద్దాం**
**జిల్లా టీడీపీ అధ్యక్షులు, టీడీపీ ఇన్ చార్జ్**





మంత్రాలయం , మే 20,(శ్రీచక్ర) : రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కా రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మినీ మహానాడు కార్యక్రమానికి డోన్ టిడిపి ఇన్చార్జ్ ధర్మవరపు సుబ్బారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజు హాజరయ్యారు. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఇప్పటి నుంచే పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ట పరచాలన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. నామినేట్ పదవులు వచ్చిన రాకపోయినా క్రమశిక్షణతో పార్టీకి పని చేయాలన్నారు. కులాన్ని చూసి ఓటు వేయరని లీడర్ షిప్ ను చూసి ఓటు వేస్తారన్నారు. తెదేపా హయంలోనే మంత్రాలయం నియోజకవర్గంలో సిసి రోడ్లు, పులికనుమ, ఆర్డీఎస్ ప్రాజెక్టులు, తదితర సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని, అయినా టిడిపి జెండాను మంత్రాలయంలో ఎగర వేయలేక పోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటి నుంచే రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో క్లస్టర్ల బూతు ఇన్చార్జిలు, మండల నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జ్ తో కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ప్రకటించినా నియోజకవర్గంలోని ప్రతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు సహకరించి వారి గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రామకృష్ణారెడ్డి , రాకేష్ రెడ్డి , రాజేష్ రెడ్డి , పల్లెపాడు రామిరెడ్డి , ముత్తురెడ్డి , కౌతాళం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, యువ నాయకులు సురేష్ నాయుడు, బసలదొడ్డి ఈరన్న , వరదరాజు, అశోక్ రెడ్డి , ఎంపిటిసి మేకల వెంకటేష్ , బంగారం నరసింహ , రాఘవేంద్ర , మాజీ జెడ్పీటిసి లక్ష్మయ్య , మాలపల్లి మాజీ సర్పంచ్ చావడి వెంకటేష్, చంద్ర, ఆర్ లక్ష్మయ్య , నాలుగు మండలాల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైల మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు “బి” గ్రేడ్‌కళాశాల సిబ్బందిని అభినందించిన పలువురు జిల్లా విద్యాసంస్థల అధికారులు

శ్రీశైలం మే 20 శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఏ ఏ సి ‘బి” గ్రేడ్ సాధించడం జరిగింది.మే నెల 14, 15 తేదీలలో న్యాక్ అక్రిడేషన్ కమిటీ వాళ్లు ఆన్లైన్లో మన కళాశాల పనితీరును మన కళాశాల సాధించినటువంటి విజయాలను, మన విద్యార్థుల ప్రతిభను, మన కళాశాలకు ఉన్నటువంటి సౌకర్యాలను, టీచింగ్ నాన్ టీచింగ్ వారికి ఉన్నటువంటి అర్హతలను, నూతన విద్యా విధానమును అమలుపరుస్తున్న తీరను పరిశీలించి, మన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ వారు’ బి’గ్రేడ్ ని కేటాయించడం జరిగింది. మన కళాశాల స్కోరు(2.05తో బి గ్రేడ్ సాధించటం జరిగింది.కళాశాల న్యాక్ బి గ్రేడింగ్ సాధించడం పట్ల నంద్యాల నోడల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ, కాలేజీకి ఎడ్యుకేషన్లో న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయబాబు గారు మరియు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులిచెర్ల హుస్సేన్ బాషా గారిని మరియు వారి సిబ్బందిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ భాష గారు కళాశాల బి గ్రేడ్ సాధించడంలో సహాయ సహకారాలు అందించినటువంటి కళాశాల సిబ్బందికి కాలేజీ డెవలప్మెంట్ కమిటీకి, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కి, స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గారికి, తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విజయానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కళాశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




నరసాపురం మే 20 శ్రీచక్ర మంగళవారం నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ పనులు పరిశీల చేయుటకు వచ్చిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కాలనీలో నివాసం ఉంటున్న తాడి అనసూయ, లంక కనకదుర్గతో మాట్లాడుతూ మీకు ప్రభుత్వం అందించే పింఛన్ సొమ్ము ప్రతినెల అందుతుందా, ఎంత అందుతుంది, ఉచిత గ్యాస్ సిలిండర్ పొందుతున్నారా, గ్యాస్ డెలివరీ డబ్బులు తీసుకుంటు న్నారా, ఎం డి యు వాహనం ప్రతినెల మీ ఇంటి వద్దకు వచ్చి రేషన్ సరుకులు అందిస్తున్నారా అని అరా తీశారు. ప్రతినెల రూ.4 వేలు చొప్పున ప్రతినెల మొదటి తేదీనే అందుకుంటు న్నామని, ఇప్పటికీ ఉచితముగా రెండు గ్యాస్ సిలిండర్లు తీసుకున్నాము అని, గ్యాస్ డెలివరీకి డబ్బులు అడగడం లేదని, రేషన్ బియ్యంఇబ్బందులు ఏమి లేవని ఆమహిళలు బదులుఇ వ్వగా జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషన ర్ అంజయ్య, తాహసిల్దార్ అయితం సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజుసందర్భంగా...



డోన్ :– మే 20 డోన్ పట్టణానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు కలచట్ల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సీసంగుంతల రంగారెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్ నాయుడు మిత్ర సంస్థ స్ఫూర్తి నిర్వాహణలో డోన్ పట్టణ, గ్రామీణ ఎన్టీఆర్ అభిమానుల మధ్యన భారీ కేక్ కట్ చేసి రైల్వే స్టేషన్ నందు అభాగ్యులకు అల్పాహార పంపిణీ, డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ కాశీనాయన సేవాశ్రమం మరియు పద్మావతి వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేపట్టి వృద్ధుల ఆకలి తీర్చారు. అదేవిధంగా ధర్మారం గ్రామానికి చెందిన మధు మహేంద్ర మిత్ర బృందం సభ్యులు స్ఫూర్తి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేసి వందలాది మంది పల్లె ప్రజల ఆకలి తీర్చారు. ఒక సినిమా హీరోకి ఇంత అభిమానులు ఉండటం, వారందరు అతని పేరు మీద ఇలా సేవా కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయం అని పట్టణ ప్రజలు డోన్ ఎన్టీఆర్ అభిమానులను అభినదించారు. ఈ కార్యమాల్లో ఎన్టీఆర్ సేవా సమితి సభ్యులు అంజి, టోనీ, యోగి, గౌస్, వెంకట్, రామచంద్ర, బాలు, మహమ్మద్, సురేష్ బాబు, సంతోష్, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, శివయ్య, మౌలి, ధర్మారం ఎన్టీఆర్ అభిమానులు మహేష్, రవి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు

## కోడి పల్లి లో పోలీస్ లు విస్తృతంగా కార్డెన్ /సెర్చ్ తనిఖీలు



హిందూపురం మే 20 లేపాక్షి మండల పరిధిలో లోని కోడి పల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ పర్యవేక్షణలో రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ ఐ నరేంద్ర , చిలమ త్తు ర్, ఎస్ ఐ మున్నీర్ అహ్మద్, మరియు లేపాక్షి పోలీసు సిబ్బంది, కోడిపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహిం చారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు ఇళ్లను రౌడీ షీటర్ లు , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమం మదం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని, సి ఐ, జనార్ధన్ సూచించారు.

# నీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ కట్

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు






కర్నూలు, మే 20 (శ్రీచక్ర): నగరంలోని ఎవరైనా తాగునీటిని వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య సముదాయ కొళాయి కనెక్షన్‌ను కట్ చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బాపూజీ నగర్, పాత బస్టాండ్, సి.క్యాంపు రైతు బజార్ ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీ నగర్ నందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు ప్రవాహం అధికంగా ఉండటంతో సిల్ట్ తొలగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదే ప్రాంతంలో కొందరు తాగునీటిని వృథా చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలకు నీటిని సక్రమంగా వాడుకోవాలసిన ఆవశ్యకతను వివరించారు. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ త్రాగు నీటిని వృథా చేస్తారో, అట్టి వారి కొళాయి కనెక్షన్ కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, అయితే కొంతమంది విలువైన త్రాగు నీటిని రోడ్లు కడగటానికి, వాహనాలు కడగటానికి వాడుతూ తాగునీటిని దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. తాగునీటిని పొదుపుగా వాడుకుంటూ నగరంలోని మిగిలిన ప్రజల త్రాగు నీటి అవసరాలకు నీరు అందుబాటులో ఉండుటకు సహకరించాలని కోరినారు. ఎవరైనా వృథా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి, కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌లను కమిషనర్ పరిశీలించి, అల్పాహారం చేస్తున్న వారితో ఆహార నాణ్యతపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు వలి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

## 56, 57వ సచివాలయాల అకస్మిక తనిఖీ




కర్నూలు, మే 20 (శ్రీచక్ర): సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. మంగళవారం ఆయన బి.క్యాంపు 56వ, అరోర నగర్ 57వ సచివాలయాలను అకస్మిక తనిఖీ చేశారు. 56వ సచివాలయంలో విఆర్ఓ, ప్లానింగ్ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడం, ఎక్కడికి వెళ్ళారో మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయ కార్యదర్శులు జవాబుదారీతనంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సచివాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోకుండా, వారి మెప్పు పొందేలా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు వచ్చినప్పుడు సంబంధింత కార్యదర్శి సెలవులో ఉంటే ఇన్‌చార్జ్ కార్యదర్శి ఆ బాధ్యతను తీసుకోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి సచివాలయ పరిధిలో పక్కాగా చేపట్టాలని, సచివాలయాన్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు

## జాతి జీవన విధానాన్ని ప్రతిబింబింపచేసేది హైందవ సంస్కృతే

## కలమందలపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

మిడుతూరు, మే 10 (శ్రీచక్ర): జాతి జీవన విధానాన్ని ప్రతిబింపచేసేది హైందవ ధర్మమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం కలమందలపాడు గ్రామంలో వెలసిన శివాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మొదటి రోజు తెలుగు పండితులు డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణ విశిష్టతపై సుదీర్ఘంగా ప్రవచించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్, వెంకటేశ్వర్లు, ఎల్ నాగన్న, బాబు, శ్రీనివాసులు, నాగార్జునతోపాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.



# జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**నేటి నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహన**
**21న జిల్లా స్థాయిలో యోగా దినోత్సవం సూచిక గా కర్టెన్ రైజర్ (ప్రారంభ సూచక సమావేశం)**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, మే 20 (శ్రీచక్ర): జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం, మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించనున్న యోగాంధ్ర క్యాంపెయిన్ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్, అడిషనల్ ఎస్పీని ఆదేశించారు. జూన్ 21 న యోగా దినోత్సవం సందర్భంగా మే 21 వ తేది నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందులో భాగంగా మే 21 వ తేదీన జిల్లా స్థాయిలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, డిఎంహెచ్వో ను ఆదేశించారు.. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా యోగా శిక్షకులకు శిక్షణ, ప్రజల్లో అవగాహన ముఖ్యాంశాలుగా ఉన్నాయన్నారు. శిక్షణ కోసం మండలానికి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను, అర్బన్ లో 4 వార్డులకు కలిపి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను గుర్తించి, జాబితాను సాయంత్రానికి ఇవ్వాలని కలెక్టర్ డిఎస్డిఓ ను ఆదేశించారు.. మే 21 నుండి 27 వరకు గుర్తించిన ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు మే 28 నుండి జూన్ 3 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.. గ్రామ స్థాయిలో జూన్ 4 వ తేది నుండి 16 వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యోగా కు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాస రచన పోటీలను పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీ లలో, నిర్వహించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ, సెట్కూరు సీఈఓ లను ఆదేశించారు..జిల్లా స్థాయిలో ప్రజలకు యోగా పై అవగాహన కల్పించేందుకు గాను మే 27 వ తేది ర్యాలీ లను నిర్వహించాలన్నారు.. జూన్ 2వ తేదీన,రంగోలి పోటీలు నిర్వహించాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పిడి లను ఆదేశించారు. జూన్ 16వ తేదీ ఫ్యామిలీ యోగా ను నిర్వహించాలని, ఇందులో 3 తరాల వారు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. జూన్ 17 వ తేదీన 75 ఏళ్ళు దాటిన వారికి ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 18,19 తేదీలలో గ్రామం నుండి జిల్లా వరకు అన్ని స్థాయిలలో యోగా పోటీలు నిర్వహించాలన్నారు. యోగా లో పాల్గొనే వారితో రిజిస్ట్రేషన్లు చేయించాలని, ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఎమ్హెచ్ఓ డా. శాంతి కళ, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీల, యోగా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# నిర్దేశిత గడువులోపు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలి

×ఇళ్ళ నిర్మాణాల్లో జీరో పని తీరు కనపరిచిన 183 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు షోకాజ్ నోటీసులు జారీ
×ప్రభుత్వ సేవలపై ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా పని చేయాలి
×ఉపాధి హామీ పనులు కల్పించకపోతే చర్యలు తప్పవు×జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 20 (శ్రీచక్ర): నిర్దేశిత గడువులోపు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని, పురోగతి చూపకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి హౌసింగ్, ఉపాధి హామీ, యోగాంధ్ర క్యాంపెయిన్, ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జూన్ 12 నాటికి నిర్దేశించిన లక్ష్యం 11706 ఇళ్ల కు గాను 6486 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 52 20 ఇళ్లను పూర్తి చేయాల్సి ఉందన్నారు.. పెండింగ్లో ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత నెల రోజులుగా ఇళ్ళ నిర్మాణాల్లో జీరో పని తీరు కనపరిచిన 183 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఆర్డీవోలు, హౌసింగ్ అంశంపై తరచూ సమీక్షలు చేసి పురోగతిని చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. వెనుకబడిన మండలాల ఎంపీడీవోలతో మాట్లాడుతూ వచ్చే వారం నాటికి పురోగతి చూపకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ సేవలకు సంబంధించి ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వారానికి 4 సర్వీసులు చొప్పున నెలకు 16 ప్రభుత్వ సర్వీస్ ల మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారన్నారు. పెన్షన్, అన్న క్యాంటీన్, రేషన్, దీపం 2, ఏపిఎస్ఆర్టిసి, పంచాయతీ సేవలు తదితర అంశాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. ఈ అంశాలకు సంబంధించి మంచి సేవలు అందించి ప్రజలు సంతృప్తి చెందేలా అధికారులు పని చేయాలన్నారు. వచ్చే నెల నుండి రేషన్ కు సంబంధించి ప్రతినెల తహసిల్దార్లు,ఆర్డీవోలు, సి ఎస్ డి టి లు, ఏఎస్ఓను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. సిఎస్టిటి పది షాపులు, ఏఎస్ఓ లు 10 షాపులు, తహసిల్దార్లు 03, ఆర్డిఓలు 3 షాపులను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎండియు ఆపరేటర్లు రేషన్ కార్డు దారులకు సరిగా రేషన్ ఇస్తున్నారా లేదా అని తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే డబ్బులు తీసుకున్న అంశం మీద గ్యాస్ ఏజెన్సీ ల మీద సమావేశాలను నిర్వహించి, డబ్బులు డిమాండ్ చేసిన గ్యాస్ డెలివరీ బాయ్స్ ను తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆర్టీసీ బస్సుల్లో సరైనవేలు వసతులు తాగునీరు తదితర అంశాల్లో దృష్టిపెట్టాలని ఏపీ ఆర్టీసీ ఆర్ఎం నాదేశించారు అలాగే విద్యుత్ శాఖకు సంబంధించి వోల్టేజ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని చెక్ చేసుకోవాలని, అలాగే పిఎం సూర్య ఘర్ గురించి ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పెన్షన్ పంపిణీలో ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని టటీటజీ జూట ని ఆదేశించారు.. ఇంటింటి నుండి చెత్త సేకరణ జరిగేలా చూడాలని డిపిఓను ఆదేశించారు. మే 21 నుండి జూన్ 21 వరకు మండల, గ్రామ స్థాయిలో యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలోను, మండలాల్లోనూ, మున్సిపాలిటీలోనూ యోగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ప్రజలకు యోగా పై అవగాహన కల్పించేందుకు గాను మే 27 వ తేది ర్యాలీ లను నిర్వహించాలన్నారు.. మే 28వ తేదీన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మండల స్థాయిలో యోగా ఈవెంట్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే రంగోలి, ఇతర అంశాల మీద పోటీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనుల కల్పనలో జూన్ నాటికి 90% లక్ష్యం సాధించాలని ఆదేశాలు జారీ చేశామని, అయినప్పటికీ ఉపాధి హామీ పనులు కల్పించడం లో వెనుకబడ్డంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాలో కూలీలకు పనులు కల్పించడానికి చాలా అవకాశం ఉందని, కేవలం నిర్దేశించిన లక్ష్యంలో 36 శాతం మాత్రమే పనులు కల్పించారని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే పని చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎంపీడీవోలను, ఏపీ ఓ లను హెచ్చరించారు.. 2025 ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు నిర్దేశించిన లక్ష్యాల్లో హాలహర్వి మండలం కేవలం 23 శాతం మాత్రమే పురోగతి సాధించిందని, హాలహర్వి మండల ఎంపిడిఓ, ఏపిఎమ్ ల నుండి సంజాయిషీ కోరాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. అలాగే కౌతాళం ఎంపిడిఓ కూడా ఎక్స్ప్లనేషన్ ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు.. ఎమ్మిగనూరు, హోలగుంద మండలాలు 33 ఆస్పరి 35 శాతం, ఆలూరు 36 శాతం మాత్రమే లక్ష్యాలు సాధించారని, ఎంపిడిఓ లను, సంబంధిత ఏపిడీలను కలెక్టర్ వివరణ కోరారు. జిల్లాలో 8 వేల 500 ఫార్మ్ పాండ్ లను జూన్ చివరి నాటికి నిర్మించాలని లక్ష్యం కాగా, ఇందులో కూడా ప్రోగ్రెస్ లేదని,1619 మాత్రమే పూర్తినయ్యాయని, 2696 గ్రౌండింగ్ అయ్యాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఇప్పటివరకు 7 వేల 277 శాంక్షన్ లు మాత్రమే తీసుకున్నారని, కోడుమూరు, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, గోనెగండ్ల, మంత్రాలయం, కర్నూలు, కౌతాళం మండలాలు శాంక్షన్ లు తీసుకోవడంలో కూడా వెనుకబడి ఉన్నారని, వీరికి షోకాజ్ నోటీస్ లు ఇవ్వాలని కలెక్టర్ డ్వామా పీడీని ఆదేశించారు.. మద్దికేర, ఆలూరు మండలాలు ఇచ్చిన లక్ష్యాలు కంటే ఎక్కువ శాంక్షన్ లు తీసుకున్నారని, అదే విధంగా శాంక్షన్ చేసిన వాటిలో కూడా దాదాపు ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు కూడా పూర్తి చేశారని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను అభినందించారు.. ఫార్మ్ పాండ్ ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, నిర్లక్ష్యం వహించకుండా పెండింగ్ లో ఉన్న వాటికి శాంక్షన్ లు తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి కూడా నిర్దేశించిన లక్ష్యం మేరకు రైతులను ఎంపిక చేసి ప్లాంటేషన్ పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ కి హాజరు కాని మండల స్పెషల్ అధికారులకు మెమో జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి వెంకట రమణయ్య, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 3.79 కోట్లు



మంత్రాలయం, మే 20,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం మే నెల హుండీ ఆదాయం రూ. 3,79, 10,455లు సమకూరినట్లు మంగళవారం మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, సురేష్ కోనాపూర్ వెల్లడించారు. భక్తులు 74 గ్రాముల బంగారం, 1830 గ్రాముల వెండిని హుండీలో కానుకులుగా సమర్పించుకున్నారని వారు పేర్కొన్నారు.

# కుడా అధికారుల పరివేక్షణ



మంత్రాలయం,మే20,(శ్రీచక్ర):మండల కేంద్రమైన మంత్రాలయంలో కర్నూలు జిల్లా కుడాప్లానింగ్అధికారివిజయబాస్కర్సిబ్బంది తో మంగళవారం పర్యటించారు. ముందుగా మంత్రాలయంలోని రాఘుసుధ సమీపంలో ఉన్న జీఆర్‌వెంచర్లు , వృద్ధాశ్రమం ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన వజ్రగిరి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రగిరి వారు ఆన్లైన్లో కుడా అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని అందులో భాగంగా కన్స్ట్రక్షన్ పనులను పరిశీలించడానికి రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం పంచాయతీ ఇంచార్జి సెక్రటరీ భాష , పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలి




మంత్రాలయం , మే 20, (శ్రీచక్ర) : రైతులు పీజీఆర్ఎస్ లో ఇచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన నేపథ్యంలో రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. రీ సర్వేలో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామ సచివాలయంలో పి జి ఆర్ ఎస్ లో రైతులు ఫిర్యాదులు పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం తహశీల్దార్ రవి , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ శ్రీనివాసరాజు మండల సర్వేయర్ అశోక్ , సచివాలయం సర్వేయర్లు తిమ్మేష్ , చిట్టెమ్మ వీఆర్వో నరసప్ప , తదితరులు ఉన్నారు.

# మహానాడుకు జూనియర్...



కడప, మే 20, తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు సమయం ఆసన్నం అవుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు కడపలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రధానంగా కమిటీలు ఏర్పాటు చేశారు. భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది. అందుకే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అయితే ఈసారి చేసే రాజకీయ తీర్మానాలు కీలకంగా మారనున్నాయి. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీ మనుగడ సాధించేలా కీలక నిర్ణయాలు తీసుకొనున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులను మహానాడులో భాగస్వామ్యం చేయనున్నారు. ఈసారి మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ ను పిలవాలని నిర్ణయం పార్టీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.తెలుగుదేశం పార్టీకి మహానాడు పండుగ లాంటిది. ఆ పార్టీ ఆవిర్భావము నుంచి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్ మరణానంతరం కూడా ఆయన జయంతి నాడు మహానాడు ను నిర్వహిస్తూ వచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కడప జిల్లాలో మహానాడు ను నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లాలో మహానాడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా మహానాడు నిర్వహించాలని టిడిపి హై కమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కడపలో మహానాడు కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు హాజరు కానున్నారు.మరోవైపు నందమూరి హీరోలను భాగస్వాములను చేయాలని టిడిపి హై కమాండ్ భావిస్తోంది. అందులో భాగంగా చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు, కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను మహానాడుకు ఆహ్వానించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకు సంబంధించి నందమూరి బాలయ్య చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపట్టారు. అటు తరువాత పార్టీ కార్యక్రమాలతో పాటు మహానాడులోనూ పాల్గొన్నారు. 2014లో ఏపీలో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. అటు తరువాత క్రమేపి పార్టీతో పాటు కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పూర్తిగా సినిమాలకే పరిమితం అయ్యారు.అయితే 2024 ఎన్నికలకు ముందు జూనియర్ ఎన్టీఆర్ పేరు తరచూ పార్టీలో వినిపించేది. జూనియర్ ఎన్టీఆర్ సేవలను వినియోగించుకోవాలని కేడర్ కోరేది. అయితే జూనియర్ ఎన్టీఆర్ పార్టీతో పాటు నందమూరి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేవారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కొందరు ముఖ్య నేతలు జూనియర్ ఎన్టీఆర్ తో సహితంగా ఉండడం? వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలపై టిడిపి అంచనాలకు తగ్గట్టు జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోవడం టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన ఆగ్రహానికి కారణమయ్యారు. అయితే 2024 ఎన్నికల్లో టిడిపి గెలిచిన తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్ కు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అటు తరువాత జూనియర్ ఎన్టీఆర్ నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు లభించడంపై జూనియర్ ఎన్టీఆర్ను అందరూ అభినందించారు. ఒక రకమైన సానుకూల వాతావరణం ఏర్పడిన ప్రస్తుత పరిస్థితుల్లో జూనియర్ ఎన్టీఆర్ మహానాడుకు పిలిస్తే బాగుంటుందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. అయితే పూర్తిగా సినిమాలపైనే ఫోకస్ పెట్టారు జూనియర్ ఎన్టీఆర్. మరి టిడిపి నుంచి ఆహ్వానం వెళ్తే ఎలా స్పందిస్తారో చూడాలి.

# బయటకు వస్తున్న వైసీపీ సీనియర్ నేతలు

విజయవాడ, మే 20,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి ది సోలో పెర్ఫార్మెన్స్. ఆ పార్టీకి కర్త, కర్మ,క్రియ ఆయనే. కుటుంబ సభ్యులకు సైతం ఆ పార్టీలో చోటు లేదని స్పష్టమైంది. సోదరితో పాటు తల్లి సైతం పార్టీకి దూరమయ్యారు. తన ఆర్థిక ప్రగతికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదిగా నిలబడి పని చేసిన విజయసాయిరెడ్డి సైతం పార్టీకి గుడ్ బై చెప్పారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి జగన్మోహన్ రెడ్డి మాటకు తిరుగులేదు. ఆయనకు ఎదురు చెప్పే ధైర్యం ఏ సీనియర్ చేయలేదు. ఆయన ముందు కూడా కూర్చోవడానికి వీలులేని పరిస్థితి ఉందని ఒక ప్రచారం ఉంది. అటువంటి జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఎదురు తిరుగుతున్నారు కొందరు సీనియర్లు. తిరుగుబాటు అనేకంటే.. జగన్మోహన్ రెడ్డికి ఉచిత సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. పరాజయం ఎంతటి వారినైనా లోకువ చేస్తుంది అంటారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో అది స్పష్టం అవుతోంది.2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో చాలామంది సీనియర్లను కాదని జూనియర్లకు మంత్రి పదవులు ఇచ్చారు. ధర్మాన ప్రసాదరావు, ఆనం రామనారాయణ రెడ్డి లాంటి నేతలను పక్కన పెట్టారు. తన సొంత మార్క్ ఉండేలా క్యాబినెట్ ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడు కూడా సీనియర్లు నోరు తెరవ లేకపోయారు. ఏదైనా ప్రభుత్వ పథకం ప్రారంభించే సమయంలో.. బటన్ నొక్కే సమయంలో సైతం తాను ఒక్కడే కుర్చీలో కూర్చునేవారు. తన తండ్రి సమకాలీకులైన మంత్రులకు సైతం కుర్చీలు ఏర్పాటు చేసే వారు కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎవరిని లెక్క చేసేవారు కాదు. అలాగని అధినేత జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించే సాహసం ఎవరు చేయలేకపోయేవారు.అయితే మొన్నటి ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. సీనియర్లు ఒక్కొక్కరు నోరు తెరుస్తున్నారు. బహిరంగంగానే జగన్మోహన్ రెడ్డి వైఫల్యాలను చెబుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి 100 కారణాలు అని ఆ మధ్యనే సీనియర్ నేత బొత్స సత్యనారాయణ చెప్పుకొచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచి పనులు చేసినా ప్రజలు తిరస్కరించాలని.. చంద్రబాబు మభ్యపెట్టి హామీలు ఇచ్చారని జగన్ పదేపదే చెబుతున్నారు. కానీ బొత్స లాంటి నేతలు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 100 కారణాలు ఉన్నాయని చెప్పుకున్నారు. ఆ 100 కారణాలు ఏంటి అన్నది బహిరంగ రహస్యమే. అది అధినేత జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన దేనని తెలుస్తోంది. పార్టీలో సీనియర్లకు గౌరవం ఇవ్వకపోవడం ఒక కారణమని కూడా చెప్పుకోవచ్చు. అయితే ఇప్పుడు అదే సీనియర్లు ఒక్కొక్కరు మీడియా ముందుకు వచ్చి మరి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాలను తప్పుపడుతున్నారు. ఆయన మంచివాడు అంటూనే తీసుకున్న నిర్ణయాలు తప్పని మాత్రం చెబుతున్నారు.కడప జిల్లాకు చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి జగన్ మంచితనం వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ ఎప్పుడూ దేవుడు చూసుకుంటాడని అన్నారని.. కానీ జగన్ కు దేవుడుకు మధ్య చంద్రబాబు ఉన్న విషయాన్ని మరిచిపోయారని.. చంద్రబాబు కుటిల రాజకీయ వ్యూహకర్తతో పోల్చిన రాచమల్లు.. జగన్మోహన్ రెడ్డి అతి మంచి వాడు అని చెప్పుకొచ్చారు. మరో సీనియర్ నేత, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోకపోవడం వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని కామెంట్స్ చేశారు. బిజెపితో కలిసి పోటీ చేసి ఉంటే అధికారంలోకి వచ్చే వాళ్ళమని తేల్చి చెప్పారు. అయితే ఇదే సీనియర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డికి సలహా ఇచ్చేందుకు సాహసించలేదు. ఇప్పుడు మాత్రం నోరు తెరిచి మంచివాడు అంటూనే జగన్మోహన్ రెడ్డిని తప్పుపడుతున్నారు.

# వంద రోజులుగా జైల్లోనే వంశీమోహన్



విజయవాడ, మే 20, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఇప్పట్లో జైలు నుంచి బయటపడే అవకాశం కనిపించడం లేదు. ఆయనపై వరుస పెట్టి కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఒక కేసులో బెయిల్ లభిస్తే.. మరో కేసు నమోదు చేస్తున్నారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ ఖైదీగానే ఉండిపోవాల్సి వస్తోంది. మరోవైపు ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. శ్వాస తీసుకోవడానికి కూడా ఆయన ఇబ్బంది పడుతున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వల్లభనేని వంశీ మోహన్ పరిస్థితిని తలచుకొని ఆయన అభిమానులు బాధపడుతున్నారు. అదే సమయంలో వల్లభనేని వంశీ మోహన్ రాజకీయంగా తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిణామాలను తలచుకొని ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రాజకీయాల విషయంలో కీలక నిర్ణయానికి వచ్చారు. బెయిల్ లభించిన వెంటనే ఆయన ఓ ప్రకటన చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ కామెంట్స్ పై పశ్చాత్తాపం.. గన్నవరం నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు టిడిపి అభ్యర్థిగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2014లో తొలిసారిగా గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2019లో రెండోసారి ఆయనకే

## రాజకీయాలకు గుడ్ బై

ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. జగన్ ప్రభంజనంలో సైతం వల్లభనేని వంశీ మోహన్ టిడిపి అభ్యర్థిగా గెలిచారు. అయితే గెలిచిన కొద్ది రోజులకే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. ఆ వ్యాఖ్యల వెనుక జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందన్నది బహిరంగ రహస్యం. అయితే ఇప్పుడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు వల్లభనేని వంశీ మోహన్. సుమారుగా 100 రోజులపాటు జైల్లో ఉండి అనారోగ్యానికి గురయ్యారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో న్యాయ సాయం అందడం లేదని ఆవేదనతో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం తన వ్యక్తిగతంగా దెబ్బతిన్నానని.. నాడు తాను ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదని ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నట్లు తెలుస్తోంది.గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి, అక్కడ పనిచేస్తున్న సత్య వర్ధన్ అనే వ్యక్తి కిడ్నాప్ వంటి కేసులు నమోదు చేశారు ఏపీ పోలీసులు. ఫిబ్రవరి 13న హైదరాబాదులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేశారు. అప్పటినుంచి కేసు మీద కేసులు పెడుతూనే ఉన్నారు. మొత్తం ఆరు కేసులు పెట్టారు. అందులో ఐదు కేసుల్లో బెయిల్ లభించింది. అయితే ఇంతలో నకిలీ ఇళ్లపట్టాలకు సంబంధించి కేసు నమోదు చేశారు. దీంతో ఆయన రిమాండ్ మరో రెండు వారాలపాటు పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. అయితే వల్లభనేని వంశీ మోహన్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో సాయం అందడం లేదు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు తెలుస్తోంది. లాయర్లతో వంశీ మోహన్ భార్య స్వయంగా మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ కోసం ఇంత చేస్తే.. అధినేత జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడంపై వల్లభనేని వంశీ మోహన్ ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు గన్నవరం విషయంలో జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను దుట్టా రామచంద్ర రావు కుమార్తెకు అప్పగిస్తారని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో వల్లభనేని వంశీ మోహన్ లో మరింత మనస్థాపం పెరిగినట్లు సమాచారం. తనకు మాట మాత్రం చెప్పకుండా నియోజకవర్గ బాధ్యతలు వేరొకరికి ఎలా అప్పగిస్తారని లోలోపల బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే బెయిల్ పై విడుదలైన వెంటనే ఒక ప్రకటన జారీ చేయాలని వంశీ నిర్ణయించుకున్నట్లు సమాచారం. రెండుసార్లు తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి తన ప్రభావాన్ని కోల్పోయారు. తన ఈ పరిస్థితికి జగన్మోహన్ రెడ్డి తీరు కారణమని వల్లభనేని వంశీ మోహన్ ఆరోపించే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే వల్లభనేని వంశీ మోహన్ లో రియలైజేషన్ కనిపిస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా ఆయన ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# చాట్ జీపీటీ, ఏఐని ఓన్ చేసుకుంటున్న బాబు

విజయవాడ, మే 20, చంద్రబాబు. ఈ మాట వింటే గుర్తుకొచ్చే పేరు టెక్నాలజీ. దేశ ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నేత చంద్రబాబు టెక్నాలజీకి జై కొట్టారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని.. తన స్నేహితుడు చంద్రబాబు టెక్నాలజీకి ఆధ్యుడు అని కొనియాడారు. గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబును చూసి చాలా నేర్చుకున్నానని చెప్పుకొచ్చారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మించిన ఘనత ఆయనదే. దీనిని ఆయన ప్రత్యర్థులు సైతం ఒప్పుకుంటారు. అయితే చంద్రబాబు తనకున్న ఈ బ్రాండ్ ను అన్ని సందర్భాల్లో వాడుకోగలరు. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అని చెబుతున్నారు. డ్రోన్స్ రంగానికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇదంతా చంద్రబాబు ముందు చూపుతోనే చేస్తున్నారు.తాజాగా విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు ఏపీ సీఎం చంద్రబాబు. అక్కడ కూడా టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టెక్ ఏఐ కాంక్లేవ్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవారు. కానీ ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించినట్లు చెప్పారు. మరోవైపు జాతీయ రహదారుల విస్తరణ విషయాన్ని కూడా ప్రస్తావించారు. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి.. పేదరికం లేని సమాజమే లక్ష్యం అని తేల్చి చెప్పారు చంద్రబాబు. రైతు అనుబంధ రంగాల సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కూడా చెప్పారు.అయితే చంద్రబాబు తన ప్రసంగంలో చివరి మాటగా టెక్నాలజీని ప్రస్తావించారు. ఏ సమావేశం అయినా తాను టెక్నాలజీ గురించి మాట్లాడకుండా ఉండలేనని కూడా చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవడంలో భారతదేశ ముందు ఉండడం ఆనందంగా ఉందన్నారు. అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని విరివిగా వాడుకుంటున్నారని చెప్పారు. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రపంచంలోనే భారతీయులు ముందున్నారని చెప్పారు. అందులో తెలుగు ప్రజలు అధికంగా టెక్నాలజీని వాడుకొని అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రస్తావించారు. తద్వారా టెక్నాలజీకి తాను ఎంత ప్రాధాన్యం ఇచ్చానో.. తద్వారా ఎంత అభివృద్ధి జరిగిందో వివరించే ప్రయత్నం చేశారు. మొత్తానికి ఏ సమావేశం అయినా.. తన టెక్నాలజీకి కొంత భాగం చంద్రబాబు కేటాయించడం పరిపాటిగా మారింది.

# గ్రీవెన్స్ సెల్ లోనే లంచం... ఆత్మహత్యాయత్నం

గుంటూరు, మే 20, )ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. వారంలో ఒకసారి ఇక్కడకు వచ్చి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. ఇలా వస్తున్న ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదనతో ప్రమాదకరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరికొందరు అధికారులే షాక్ తినేలా ప్రవర్తిస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్‌కు ఓ యువతి వచ్చింది. తన భూమి కబ్జా అయిందని చెప్పింది. భువనేశ్వరి అనే యువతి తన సమస్యను వివరించే అర్జీతోపాటు తన చెవిదుద్దులను కూడా అధికారుల ముందు పెట్టింది. దీంతో అధికారులు షాక్ తిన్నారు. తన భూమి కబ్జాకు గురి అయిందని వాపోయారు. తన భూమి వివాదం కోర్టులో ఉండగానే కొందరు వ్యక్తులు వచ్చి కబ్జా చేశారని. అక్కడ ఇల్లు నిర్మిస్తున్నారని తెలిపింది. భూ వివాదంపై స్థానిక నాయకత్వాన్ని అధికారులను కలిసినా ఎవరూ న్యాయం చేయడం లేదని ఆ యువతి బోరుమన్నారు. డబ్బులు ఉన్న వారికే న్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే ఉన్నతాధికారులైనా న్యాయం చేస్తారనే తన చెవి దుద్దులను తీసి ఇచ్చినట్టు చెబుతున్నారు. తనకు ఎవరి అండా లేదని అన్నారు. తాతయ్య తానే ఉంటున్నామని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. గుంటూరు జిల్లాలో కూడా కలెక్టరేట్ వద్ద మహిళ సూసైడ్ అటెంప్ట్ చేశారు. తన సమస్యలు చెప్పుకోవడానికి ఈ ఉదయం కలెక్టరేట్‌కు వెళ్లారు. తన స్థలం కబ్జాకు గురి అయిందని చాలా రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు. అందుకే ఇవాళ కలెక్టరేట్‌కు వచ్చిన ఆమె తన తెచ్చుకున్న పురుగుల మందు తాగేశారు. పురుగుల మందు తాగేసిన మహిళ తన భూమి కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు ఈ విషయం చెప్పేసి అక్కడే కూర్చుండిపోయారు. వెంటనే అధికారులు స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. స్పాట్‌కు వచ్చిన పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. తాను అక్కడి నుంచి కదలబోనంటూ భీష్మించించారు. తన భూమిని కబ్జా చేసిన వాళ్ళపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తానికి ఆమెను అధికారులు ఒప్పించి అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# చిత్తూరు, విజయనగరం జిల్లాలకు కుంకీ ఏనుగులు

తిరుపతి, మే 20, ఆంధ్రప్రదేశ్‌కు కుంకీ ఏనుగులు ఎంట్రీ ఇవ్వబోతున్నాయి.. రాష్ట్రంలో పంట పొలాలను నాశనం చేస్తున్న ఏనుగుల బెడద నుంచి రక్షించేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఏనుగుల్ని అదుపు చేయడానికి కర్ణాటక ప్రభుత్వం సహకారంతో ఆరు కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయి. ఈ మేరకు కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే క్లారిటీ ఇచ్చారు. ఈ నెల 21న బెంగళూరులోని విధానసౌధలో ఏనుగులను అప్పగించే కార్యక్రమం జరుగుతుందన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.కర్ణాటక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాలతో స్నేహంగా ఉంటోంది అని మంత్రి ఈశ్వర్ ఖండ్రే అన్నారు. గతేడాది ఆగస్టు 8న పవన్ కళ్యాణ్ కుంకీ ఏనుగులు కావాలని కోరారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 27న విజయవాడలో జరిగిన చర్చల్లో ఏనుగులను ఇచ్చేందుకు అంగీకరించారని.. ఇప్పుడు వాటిని ఇవ్వడానికి సిద్ధంగా



ఉన్నామన్నారు. మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొనే ఏనుగులను మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం లేదన్నారు. ఏపీ నుంచి ఏనుగులు కర్ణాటకలోకి రాకుండా అక్కడి ప్రభుత్వమే చర్యలు తీసుకుంటోంది అన్నారు.ఆంధ్రప్రదేశ్ (ఏపీ), కర్ణాటక ప్రభుత్వాలు కుంకీ ఏనుగుల విషయంలో ఒక ఒప్పందం చేసుకున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపడానికి ఈ ఒప్పందం కుదిరింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగుల వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఈ చర్య తీసుకున్నారు. ఈ సమస్యపై పవన్ కళ్యాణ్ ఇటీవల బెంగళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపమని ఆయన కోరగా, వారు వెంటనే అంగీకరించారు. ఈ మేరకు ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగింది.చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏనుగుల సంచారం వల్ల వస్తున్న సమస్యలను పరిష్కరించడానికి కుంకీ ఏనుగులను తెస్తున్నామన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో మాట్లాడిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ దగ్గర ఉన్న ఏనుగులు వయసు పైబడటంతో ఇబ్బందులు వస్తున్నాయని.. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులను పంపమని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా ఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్పోర్ట్స్ న్యూస్

## తన సెంటిమెంట్ కారును గిఫ్ట్‌గా ఇచ్చిన రోహిత్ శర్మ




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ప్రారంభంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రోహిత్ శర్మ తనకు ఎంతో ఇష్టమైన నీలం రంగు లాంబోర్గిని ఉరుసు కారును పోటీ విజేతకు బహుమతిగా ఇచ్చాడు. సుమారు రూ.4 కోట్ల విలువైన ఈ కారు '264'అనే నంబర్ ప్లేట్‌తో రోహిత్ శర్మకు ఎంతో ప్రత్యేకమైనది. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ తన నీలం రంగు లాంబోర్గిని ఉరుస్‌ను విజేతకు అందజేస్తానని ఓ ప్రకటనలో ముందుగానే ప్రకటించారు. ఈ కారు రోహిత్‌కు ఎంతగానో సెంట్‌మెంట్‌గా ఉండటంతో ఆయన తన మాటను వెనక్కు తీసుకుంటారని చాలా మంది భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందుగా చేస్తూ రోహిత్ శర్మ తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. విజేత కుటుంబంతో రోహిత్ శర్మ కలిసి ఫోటోలు దిగి కారు తాళాలను స్వయంగా అందజేశారు.ఈ లాంబోర్గిని కారు రోహిత్ శర్మకు ఎంతో ప్రత్యేకమైనది. దానికి ముఖ్యకారణం ఆ కారు నంబర్ ప్లేట్. 2014లో శ్రీలంకపై సాధించిన రికార్డు స్కోరు 264కు గుర్తుగా.. రోహిత్ శర్మ కారు నంబర్ '264' అద్భుతమైన కెరీర్ జ్ఞాపకానికి ప్రతీకగా నిలిచింది. 2014లో శ్రీలంకపై కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో రోహిత్ శర్మ 264 పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అప్పటి నుంచి రోహిత్ శర్మకు ఆ స్కోరు కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. అలాంటి కారును బహుమతిగా ఇవ్వడం అనేది కేవలం మాట నిలబెట్టుకోవడమే కాకుండా రోహిత్ శర్మకు అభిమానులు పట్ల ఉన్న నిబద్ధత, ఉదారతను చాటింది.

## ముంబై జట్టులోకి ముగ్గురు మొనగాళ్లు




ఐపీఎల్ 2025లో మూడు జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ఇందులో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు ఉన్నాయి. ఇప్పుడు నాలుగో జట్టు ఇంకా ప్లేఆఫ్‌లోకి ప్రవేశించలేదు. దీని కోసం ముంబై ఇండియన్స్ బలమైన పోటీదారుగా పరగణించబడుతోంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. అదే సమయంలో ప్లేఆఫ్స్‌కు ముందు ముంబై ఇండియన్స్ జట్టు మూడు కీలక మార్పులు కనిపించాయి. పలు కారణాలతో దూరమైన ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్, విల్ జాక్స్ స్థానంలో ముగ్గురు కొత్త ఆటగాళ్లను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకుంది. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది.ఇంగ్లాండ్ ఆటగాళ్లైన జానీ బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్‌లతో పాటు శ్రీలంకకు చెందిన చరిత్ అసలంకను ముంబై జట్టులోకి తీసుకున్నారు. వారిని విల్ జాక్స్, కార్బిన్ బాష్, ర్యాన్ రికెల్టన్ స్థానాల్లో రీప్లేస్‌మెంట్‌గా ముంబై యాజమాన్యం పేర్కొంది. ప్లేఆఫ్స్ నుంచి వారు అందుబాటులో ఉంటారని వెల్లడించింది. భారత్– పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తత కారణంగా ఐపీఎల్ 2025 ఒక వారం పాటు రద్దు చేయబడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత విదేశీ ప్లేయర్లు తమ దేశాలకు తిరిగి వెళ్లారు. కొంత మంది ఆటగాళ్లు తిరిగి వచ్చినప్పటికీ కొందరు జాతీయ విధుల కారణంగా ఐపీఎల్‌కు తిరిగి రాలేకపోయారు. ఇందులో ముగ్గురు ముంబై ఇండియన్స్ ఆటగాళ్లు కూడా ఉన్నారు. వారే విల్ జాక్స్, ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్‌లకు బదులుగా జానీ బెయిర్‌స్టో, చరిత్ అసలంక, రిచర్డ్ గ్లీసన్‌లను జట్టులోకి తీసుకున్నారు.ముంబై ఇడియన్స్ ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ కోసం ఈ ముగ్గురు ఆటగాళ్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇంగ్లాండ్ డాషింగ్ ఆల్ రౌండర్ విల్ జాక్స్ స్థానంలో వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ జానీ బెయిర్‌స్టోను జట్టులోకి తీసుకున్నారు. జానీ బెయిర్‌స్టో రూ.5.25 కోట్లతో జట్టులోకి తీసుకున్నారు. ఇది కాకుండా, ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ రిచర్డ్ గ్లీసన్‌ను ర్యాన్ రికెల్టన్ స్థానంలో రూ.1 కోటి ధరకు జట్టులోకి తీసుకున్నారు. మరోవైపు, కార్బిన్ బాష్ స్థానంలో చరిత్ అసలంకను రూ.75 లక్షల ధరకు కొనుగోలు చేశారు. కాగా ముంబై ఇండియన్స్ జట్టు ప్లేఆఫ్స్ చేరాలంటే రాబోయే 2 మ్యాచుల్లో తప్పకుండా గెలవాల్సిందే.

## ఓటమి తర్వాత సాకులు చెప్పిన రిషబ్ పంత్!

అభిషేక్ శర్మ (20 బంతుల్లో 59), హెన్రిచ్ క్లాసెన్(28 బంతుల్లో 47), కమిందు మెండిస్(21 బంతుల్లో 32), ఇషాన్ కిషన్(28 బంతుల్లో 35) అద్భుతంగా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ సోమవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ ఓటమితో లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. 12 మ్యాచ్‌ల్లో లక్నోకు ఇది ఏడో ఓటమి. ఆ జట్టు 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉంది. 12 మ్యాచ్‌ల్లో నాలుగో విజయంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎనిమిదో స్థానంలో ఉంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ 7 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోరు చేసింది. మ్యాచ్ ఓడిపోయిన అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ కీలక ప్రకటన చేశాడు.ఐపీఎల్ టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత రిషబ్ పంత్ ఓ వింత ప్రకటన చేశాడు. గాయాల కారణంగా తాము కొన్ని లోపాలను పూరించాల్సి ఉందని తెలుసని.. ఒక జట్టుగా దాని గురించి మాట్లాడకూడదని నిర్ణయించుకున్నామన్నాడు. మేము ప్లాన్ చేసిన విధంగానే బౌలింగ్ దాడి ఉంటే కథ వేరేలా ఉండేదన్నాడు. కొన్ని సార్లు విషయాలు నచ్చినట్లు జరుగుతాయి.. కొన్ని సార్లు జరగవని నిరాశను వ్యక్తం చేశాడు.మా ఆట తీరు పట్ల మేము గర్వంగా ఉన్నామని.. సానుకూల అంశాలపై దృష్టి పెడతామని రిషబ్ పంత్ అన్నాడు. లక్నోకు బలమైన బ్యాటింగ్ లైనప్‌తో పాటు బౌలింగ్ లైనప్ కూడా ఉందన్నాడు. వారు అద్భుతంగా బౌలింగ్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయన్నాడు. మేము దానిని పూర్తిగా ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నామన్నాడు. మేము 10 పరుగులు తక్కువగా చేశామని మాకు తెలుసన్నాడు. మేము కొన్ని సందర్భాలలో బాగా ఆడాం కానీ మ్యాచ్‌ను పూర్తి చేయలేకపోయామన్నాడు. దిగ్వేష్ రతి బాగా రాణించాడని చెప్పుకొచ్చాడు. ఇది దిగ్వేష్ రతికి మొదటి సీజన్ అని.. అతను బౌలింగ్ చేసిన తీరు చూడటం బాగుందన్నాడు.ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించబడిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ 7 వికెట్లకు 205 పరుగుల భారీ స్కోరు చేసింది. కానీ సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.2 ఓవర్లలో 4 వికెట్లకు లక్ష్యాన్ని చేరుకుంది. లక్ష్యాన్ని ఛేదించే జట్టు 200 కంటే ఎక్కువ పరుగులు చేసి గెలవడం ఈ మైదానంలో ఇదే తొలిసారి. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎప్పుడూ ఒత్తిడికి గురికాకపోవడంతో అభిషేక్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే 4 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో వరుసగా 4 సిక్సర్లు బాది 18 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.




## దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ వేటు.. అభిషేక్‌కు 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత



లక్నో: ఐపీఎల్(ఎఖఔ 2025)లో లక్నో బౌలర్ దిగ్వేశ్ రాథీ, హైదరాబాద్ సన్‌రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మకు.. జరిమానా పడింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఆ ఇద్దరూ వాగ్వాదాని దిగారు. అభిషేక్ ఔటైన సమయంలో .. దిగ్వేశ్ తన సిగ్నేచర్ స్టయిల్ సెండాఫ్ ఇచ్చాడు. ఆ టైంలో అభిషేక్, దిగ్వేశ్ మధ్య వాగ్వాదం జరిగింది. అంపైర్లు, ఫీల్డర్లు ఆ ఇద్దర్నీ వేరు చేశారు. అయితే దిగ్వేశ్‌పై 50 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో పేర్కొన్నది. ఆర్టికల్ 2.5 కింద ఈ సీజన్‌లో మూడవసారి లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐపీఎల్ తెలిపింది. ఇప్పటి వరకు అతను రెండు డీమెరిట్ పాయింట్లు కూడగట్టుకున్నాడు. దీంతో అతనిపై ఒక మ్యాచ్ వేటు పడినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు. ఒక మ్యాచ్ వేటు వల్ల స్పిన్నర్ దిగ్వేశ్.. అహ్మదాబాద్‌లో మే 22వ తేదీన గుజరాత్ టైటాన్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు దూరం కానున్నాడు.ఇక సన్‌రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మకు మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని అతను ఉల్లంఘించాడు. ఆర్టికల్ 2.6 కింద అతను తొలిసారి లెవల్ 1 అఫెన్స్‌కు పాల్పడినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో పేర్కొన్నది. అతని ఖాతాలోకి ఓ డీమెరిట్ పాయింట్ కూడా జతకూడింది. చేజింగ్ సమయంలో 8వ ఓవర్‌లో అభిషేక్ భారీ షాట్‌కు ప్రయత్నించాడు. అయితే డీప్‌లో శార్దూల్ ఆ క్యాచ్ అందుకున్నాడు. దీంతో దిగ్వేశ్ తన రెగ్యులర్ స్టయిల్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో అభిషేక్, దిగ్వేశ్‌లు వాగ్వాదానికి దిగారు. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అభిషేక్ కేవలం 20 బంతుల్లో 59 రన్స్ చేసి .. హైదరాబాద్ విక్టరీలో కీలక పాత్ర పోషించాడు.

## నేను ఎప్పుడు ఏడ్చాను? కామెడీ చేయకండి: వైభవ్ సూర్యవంశీ



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు, 14 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన ఆటతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచి క్రికెట్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచాడు. ఆ తర్వాత 35 బంతుల్లోనే సెంచరీ నమోదు చేసి ఈ ఘనతను అందుకున్న అత్యంత పిన్నవయస్కుడిగా వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. రూ. 1.10 లక్షలకు ఈ బీహార్ కుర్రాడిని రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేయగా.. జట్టుకు గొప్ప ఆస్తిగా మారిపోయాడు.ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకోకపోయినా.. సూర్యవంశీ ఆట ఆ జట్టు అభిమానులను సంతోష పెట్టింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో అరంగేట్ర మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 20 బంతుల్లో 34 పరుగులు చేసి ఔటయ్యాడు. మైదానం వీడే సమయంలో ఏడ్చాడు. కళ్లను తుడుచుకుంటూ పెవిలియన్‌వైపు నడిచాడు. పిల్లాడి పసితనం బయటపడిందని నెటిజన్లు కామెంట్ చేశారు. 14 ఏళ్ల వయసులో ఏడ్వడం సహజమేనని కామెంట్ చేశారు.చెన్నై సూపర్ కింగ్స్‌తో ఈ సీజన్‌లో ఆఖరి మ్యాచ్‌కు సిద్దమైన వైభవ్ సూర్యవంశీ.. తొలి మ్యాచ్‌లో ఔటైన అనంతరం ఏడ్వడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను ఎప్పుడు ఏడ్చాను? కామెడీ చేయకండి'అని ఎదురు ప్రశ్నించాడు. 'నేను ఎప్పుడు ఏడ్చాను? నా కళ్లు మండటంతో చేతితో రుద్దుకున్నాను. నేను ఔటైన వెంటనే స్టేడియంలోని బిగ్ స్క్రీన్ చూశాడు. ఆ లైటింగ్ నా కళ్లపై పడటంతో మసకబారాయి. దాంతోనే నా కళ్లను రుద్దుకున్నాను. ఇది చూసి జనాలంతా నేను ఏడ్చానని భావించారు. నేను ఏడ్వలేదు. కళ్లపై లైటింగ్ పడటంతోనే అలా చేయాల్సి వచ్చింది.'అని వైభవ్ సూర్యవంశీ అసలు విషయం చెప్పాడు.ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశీ 219 స్ట్రైక్‌రేట్‌తో 195 పరుగులు చేశాడు. సీజన్ మధ్యలో అవకాశాలు అందుకున్న అతను.. ఇదే నిలకడ కనబరిస్తే వచ్చే సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచే తుది జట్టులో ఉండనున్నాడు. టీమిండియా తరఫున ఇప్పుడే వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేయలేడు. బీసీసీఐ, ఐసీసీ నిబంధనల ప్రకారం 15 ఏళ్లు దాటిన ఆటగాళ్లనే అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు అనుమతిస్తారు.

## లసిత్ మలింగ భారీ రికార్డును బ్రేక్ చేసిన హర్షల్ పటేల్

సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ బౌలర్ హర్షల్ పటేల్ ఐపీఎల్‌లో భారీ రికార్డు సాధించాడు. హర్షల్ పటేల్ లసిత్ మలింగ భారీ ఐపీఎల్ రికార్డును బ్రేక్ చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో హర్షల్ పటేల్ ఒక వికెట్ తీసుకున్నాడు. హర్షల్ పటేల్ ఐడెన్ మార్క్రమ్ వికెట్ తీసుకుని ఐపీఎల్‌లో 150 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. ఈ మైలురాయిని చేరుకున్న అత్యంత వేగవంతమైన బౌలర్‌గా హర్షల్ పటేల్ గొప్ప రికార్డును నమోదు చేశాడు.గతంలో ఐపీఎల్ సిరీస్‌లో లసిత్ మలింగ 2444 బంతుల్లో 150 వికెట్లు తీసి రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు జరిగిన ఐపీఎల్ సిరీస్‌లో అతి తక్కువ బంతుల్లో 150 వికెట్లు తీసిన రికార్డు అదే. ఐపీఎల్‌లో లసిత్ మలింగను ఒక లెజెండ్‌గా భావిస్తుండగా.. హర్షల్ పటేల్ ఇప్పుడు మలింగ రికార్డును బ్రేక్ చేశాడు. హర్షల్ పటేల్ ఐడెన్ మార్క్రమ్ వికెట్ తీసుకునేటప్పుడు అతను ఐపీఎల్‌లో 2381 బంతులు మాత్రమే బౌలింగ్ చేశాడు. హర్షల్ పటేల్ మలింగ కంటే 63 బంతులు తక్కువ వేసి 150 వికెట్లు పడగొట్టడం గమనార్హం.ఈ జాబితాలో యుజ్వేంద్ర చాహల్ మూడో స్థానంలో ఉన్నాడు. చాహల్ 2543 బంతుల్లో 150 వికెట్లు పడగొట్టాడు. డ్వేన్ బ్రావో 2656 బంతుల్లో 150 వికెట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. బుమ్రా ఐదో స్థానంలో ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా 2832 బంతుల్లో ఈ ఘనతను సాధించాడు.ఐపీఎల్ సిరీస్‌లో అతి తక్కువ బంతుల్లో మొదటి 150 వికెట్లు తీసిన బౌలర్ల జాబితా ఇదే..హర్షల్ పటేల్ – 2381 బంతులులసిత్ మలింగ – 2444 బంతులుయుజ్వేంద్ర చాహల్ – 2543 బంతులుడ్వేన్ బ్రావో – 2656 బంతులుజస్‌ప్రీత్ బుమ్రా – 2832 బంతులులక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో హర్షల్ పటేల్ 4 ఓవర్లలో 49 పరుగులు ఇచ్చి నిరాశపరిచాడు. ఈ సంవత్సరం హర్షల్ పటేల్ ఓవర్‌కు సగటున 9.59 పరుగులు ఇచ్చాడు. హర్షల్ పటేల్ వికెట్లు తీస్తున్నప్పటికీ పరుగులు సాధించడంలో ఇబ్బంది పడుతున్నాడు.

# గర్భిణీ స్త్రీలు పనికి వెళితే, ఈ విషయాలను గుర్తుంచుకోండి



తల్లిగా మారడం అనేది ప్రతి స్త్రీ జీవితంలో అత్యంత అందమైన మరియు సమానమైన సవాలుతో కూడుకున్న భాగం. గర్భం దాల్చిన తర్వాత, స్త్రీ మానసికంగా మరియు శారీరకంగా చాలా మార్పులకు లోనవుతుంది. అయితే ఇన్ని మార్పులతో పాటుగా సాగిపోయే మహిళ మరింత గౌరవప్రదంగా మారుతోంది. ఎందుకంటే గర్భవతిగా ఉన్నప్పుడు పని చేయడం అంత సులభం కాదు. భయపడాల్సిన అవసరం లేదు. మీరు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే, మీరు సౌకర్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు.మీరు ప్రస్తుతం గర్భవతిగా మరియు పని చేస్తున్నట్లయితే, ఏవైనా ఆరోగ్య సమస్యలను నివారించడానికి గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. వాటిని ఇక్కడ చూడండి.తల్లి తన బిడ్డకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. ఇంట్లో గర్భిణులతో కలిసి భోజనం చేయడం మర్చిపోవద్దు. మీ భోజనం సమతుల్యంగా మరియు పోషకమైనదిగా ఉంచడానికి మీ భోజనంలో ఆకుపచ్చ ఆకు కూరలు మరియు తృణధాన్యాలు జోడించండి. ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా తీసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది శిశువు పెరుగుదలను పెంచుతుంది.

అవకాడో, కాలీఫ్లవర్, నారింజ వంటి ఫోలిక్ యాసిడ్ ఆహారాలను తినండి.పనిలో ఉన్నప్పుడు జంక్ ఫుడ్ తినడం మానుకోండి. వీధి ఆహారం లేదా ఉప్పు లేదా చక్కెర అధికంగా ఉండే వస్తువులను నివారించండి. మజ్జిగ మరియు తాజా రసం మంచిది.స్త్రీలను ఆకర్షించడంలో ఈ 5 రాశుల వారు మన్మథులే... ఇందులో మీ రాశి ఉందా?స్త్రీలను ఆకర్షించడంలో ఈ 5 రాశుల వారు మన్మథులే... ఇందులో మీ రాశి ఉందా?మొదటి త్రైమాసికంలో ఉదయం తలనొప్పి లేదా వికారం సాధారణం. ఇది సాధారణంగా ఉదయం మరియు మీ రోజును



ప్రారంభించడం మీకు కష్టంగా ఉంటుంది. వికారం తగ్గించడానికి, రోజంతా స్నాక్స్ తినండి. మీ లంచ్ బాక్స్‌లో సలాడ్, పండ్లు, బిస్కెట్లు ప్యాక్ చేయండి. వికారంగా ఉన్నప్పుడు ఈ స్నాక్స్ తినండి. చింతపండు గులకరాళు ,, జామకాయలు చేతిలో పట్టుకోవడం కూడా మంచిది.గర్భిణీ స్త్రీలు ఈ 7 పనులు చేయకూడదు...అలా చేస్తే తల్లి బిడ్డ ఇద్దరికీ ప్రమాదమే!గర్భిణీ స్త్రీలు ఈ 7 పనులు చేయకూడదు...అలా చేస్తే తల్లి బిడ్డ ఇద్దరికీ ప్రమాదమే!పనిలో ఎక్కువసేపు వేచి ఉండకండి ఎందుకంటే ఇది వెన్ను మరియు కాళ్ళ నొప్పికి కారణమవుతుంది. ఎక్కువసేపు ఉండడం వల్ల పిండానికి రక్తప్రసరణ తగ్గి శిశువు ఎదుగుదల మందగిస్తుంది. పురుషులు ముద్దులు పెట్టే ప్రదేశం మరియు వాటి అర్థాలు ఏమిటో మీకు తెలుసా?పురుషులు ముద్దులు పెట్టే ప్రదేశం మరియు వాటి అర్థాలు ఏమిటో మీకు తెలుసా?గర్భం స్త్రీపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. దానితో పని చేయడం అదనపు ఒత్తిడిగా అనిపిస్తుంది. పనిలో ఉన్న మీ సహోద్యోగులు మరియు నిర్వాహకులతో మీ ఒత్తిడిని చర్చించండి. అవసరమైతే వారు ఇంటి నుండి పని చేయగలరా అని వారిని అడగండి.

# చుండ్రు, ఎక్జిమా నివారణకు వేప నూనె ఎలా ఉపయోగించాలో తెలుసుకోండి

కొన్ని రోజులు మీకు అలసట లేదా విచారంగా అనిపించినప్పుడు మీరు వేప చెట్టు కింద కూర్చుని గాలిని పీల్చేటప్పుడు కొంచెం తేలికపాటి అనుభూతి చెందుతారు. ఈ వేప చెట్ల నుండి వచ్చే గాలి రిఫ్రెష్, కల్తీ మరియు ఆక్సిజన్ అధికంగా ఉంటుంది. కొన్ని నిమిషాలు చెట్ల కింద కూర్చోవడం కూడా మీ శరీరమంతా రిఫ్రెష్ అవుతుంది. అదేవిధంగా, వేప ఆకులు మరియు కాయలు వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి. వాటి ద్వారా లభించే వేప నూనె కూడా అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. ఈ వేప నూనె జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు చుండ్రును తొలగించడానికి సహాయపడుతుంది. వేప నూనె మీ తలపై కొన్ని జుట్టు సంబంధిత సమస్యలకు శక్తివంతమైన చికిత్సగా ఉంటుంది. చుండ్రు, దురద, చర్మశోథ, సోరియాసిస్, చుండ్రు మరియు మొటిమల వంటి సమస్యలను సరిదిద్దడంలో వేప నూనె సహాయపడుతుంది. జుట్టు పెరుగుదల జుట్టు పెరుగుదల వేప నూనె మీ జుట్టును అనేక విధాలుగా కాపాడుతుంది. అంటే, ఈ నూనె మొదట తలని ఆరోగ్యంగా చేస్తుంది. అలాగే వేప నూనె తలమీద ఉండే సూక్ష్మజీవుల నుండి ఎటువంటి జోక్యం లేకుండా జుట్టు కుదుళ్ల బాగా పెరగడానికి సహాయపడుతుంది. అదనంగా, దీనిలోని యాంటీఆక్సిడెంట్లు జుట్టును దెబ్బతినకుండా కాపాడుతుంది. వేప నూనెతో తలమీద వేసి మసాజ్ చేయడం వల్ల జుట్టు మందంగా మరియు బలంగా ఉంటుంది. ముఖంలో ముడుతలను మాయం చేయడానికి ఆముదం ఎలా ఉపయోగించాలి?ముఖంలో ముడుతలను మాయం చేయడానికి ఆముదం ఎలా ఉపయోగించాలి? కావల్సినవి కావల్సినవి 1/2 టీస్పూన్ వేప నూనె 3 టేబుల్ స్పూన్లు కొబ్బరి నూనె లావెండర్ నూనె 10 చుక్కలు మొదట వేప నూనె, కొబ్బరి నూనె బాగా కలపాలి. జుట్టు పెరుగుదలను పెంచడానికి లావెండర్ నూనెను జోడించండి మరియు మిశ్రమాన్ని మీ తలపై బాగా మసాజ్ చేయండి. తర్వాత ఒక గంట తర్వాత మంచి షాంపూని ఉపయోగించి శుభ్రం చేసుకోండి. సన్ టాన్ (చేతుల నలుపు) తొలగించే సాధారణ హోమ్ రెమెడీస్సన్ టాన్ (చేతుల నలుపు) తొలగించే సాధారణ హోమ్ రెమెడీస్ చుండ్రు మరియు దురద చుండ్రు మరియు దురద కాండిడా చుండ్రుకు ఇది ప్రధాన కారణాలలో ఒకటి. వేప నూనె అనేక శిలీంధ్రాలతో పోరాడటానికి ప్రభావవంతంగా ఉంటుంది. అలాగే, తలపై ఎర్రటి పుండ్లు, దురద మరియు చికాకు ఉన్నప్పుడు చుండ్రు వస్తుంది. వేప నూనెలో, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీసెప్టిక్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ లక్షణాలు చుండ్రు మరియు తలమీద దురదను వదిలించుకోవడానికి ఉత్తమ పరిష్కారం. మీ వద్ద ఈ 'ఒక పదార్థం' ఉంటే చాలు, చర్మ సమస్యలు వెంటనే తొలగిపోతాయని మీకు తెలుసా?మీ వద్ద ఈ 'ఒక పదార్థం' ఉంటే చాలు, చర్మ సమస్యలు వెంటనే తొలగిపోతాయని మీకు తెలుసా? కావల్సినవి కావల్సినవి 1/2 టీస్పూన్ వేప నూనె 3 టేబుల్ స్పూన్లు ఆలివ్ ఆయిల్ రెండింటిని బాగా మిక్స్ చేసి, మీ తల మరియు జుట్టుకు బాగా మసాజ్ చేసి ఒక గంట పాటు అలాగే ఉంచండి. తామర తామర తామర అనేది చర్మం పొడిబారడం మరియు చికాకు కలిగించే పరిస్థితి. అప్పుడప్పుడు మంట కారణంగా చర్మంపై అవశేష దద్దుర్లు ఏర్పడతాయి. దీనిని వెంటనే పరిష్కరించలేము. దీనికి నెలలు లేదా సంవత్సరాలు పట్టవచ్చు. కానీ వేప నూనెను చర్మపు మంటకు ఉత్తమ ఔషధంగా ఉపయోగించవచ్చు. వేప నూనె యొక్క శోథ నిరోధక లక్షణాలు త్వరగా నయం చేయడంలో సహాయపడతాయి. అదనంగా, వేప నూనెలోని యాంటీ–హిస్టామిన్ లక్షణాలు అలెర్జీ ప్రతిచర్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అదనంగా, వేప నూనె చర్మాన్ని తేమ చేస్తుంది, పొడి మరియు పగిలిన చర్మాన్ని రిపేర్ చేస్తుంది మరియు ఆరోగ్యంగా మరియు సున్నితంగా చేస్తుంది. కావల్సినవి కావల్సినవి 1/2 టీస్పూన్ వేప నూనె 3 టేబుల్ స్పూన్లు బాదం నూనె వేప నూనె మరియు బాదం నూనె రెండింటినీ బాగా కలపండి. మీ చర్మం దురద ఉన్న ప్రదేశంలో కొద్దిగా నూనె పోసి, మీ చర్మం నూనెను గ్రహించే వరకు మసాజ్ చేయండి. డెర్మటైటిస్ తరచుగా చేయడం వలన త్వరగా నయమవుతుంది. సోరియాసిస్ సోరియాసిస్ పురాతన ఆయుర్వేద ఔషధంలో, మేము సోరియాసిస్, చర్మశోథ, పొలుసుల గాయాలు మరియు చర్మం యొక్క ఎరుపును తగ్గించడానికి వేప నూనెను ఉపయోగించాము.

# త్వరగా బరువు తగ్గాలంటే రోజుకు ఎన్నిసార్లు తినాలో తెలుసా?



ఊబకాయం అనేది ప్రస్తుత రోజుల్లో చాలా మందిని వేధిస్తున్న సమస్య. మీరు ఊబకాయంతో ఉన్నట్లయితే, మీరు జీవితంలో తరువాత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. స్థూలకాయం వల్ల రక్తపోటు, మధుమేహం, గుండె సమస్యలు మొదలగునవి. అందువల్ల, సరైన శరీర బరువును నిర్వహించడం చాలా ముఖ్యం. బరువు తగ్గడం విషయానికి వస్తే, ప్రజలలో చాలా గందరగోళం ఉంది. ఆహారం మరియు వ్యాయామానికి సంబంధించిన ప్రశ్నలతో వారు ఎల్లప్పుడూ పోరాడుతూ ఉంటారు.బరువు తగ్గడం గురించి ఇంటర్నెట్‌లో చాలా సమాచారం అందుబాటులో ఉంది. తప్పు మరియు తప్పు అనే తేడాను గుర్తించడం ప్రజలకు కష్టం. మీరు బరువు తగ్గడానికి లేదా కండరాలను పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్న వారైతే, మీ ఆహారంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యత మీకు తెలుసు. మీ బరువు తగ్గించే ప్రయాణంలో మీరు రోజుకు ఎన్నిసార్లు తినాలి అనే దాని గురించి ఈ వ్యాసంలో మీరు నేర్చుకుంటారు.బరువు చూసేవారిలో అలాంటి ప్రశ్న ఏమిటంటే ఒకరు రోజుకు ఎన్నిసార్లు తింటారు. రోజుకు మూడు పెద్ద భోజనం కంటే 5–6 చిన్న భోజనం తినడం మంచిదని కొందరు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. దీనివల్ల వేగంగా బరువు తగ్గుతారు. కానీ ఇది నిజంగా సహాయపడుతుందా? ఈ వ్యాసంలో, ఈ సాధారణ ప్రశ్నకు సమాధానాన్ని కనుగొనడానికి మేము ప్రయత్నించాము. యూనివర్శిటీ ఆఫ్ ఒట్టావా నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, మూడు పూటలకు బదులుగా ఆరుసార్లు తినడం ద్వారా కేలరీలను విభజించడం వల్ల ఎటువంటి ప్రయోజనం లేదా ప్రతికూలత లేదు.ఆరు భోజనానికి బదులుగా మూడు పూటలా తినడం వల్ల క్యాలరీ బర్నింగ్ లేదా కొవ్వు తగ్గే ప్రక్రియపై ప్రభావం పడదని మరో అధ్యయనం సూచిస్తుంది. బదులుగా, ఆరు భోజనాలు తినడం వల్ల ప్రజలు సాధారణం కంటే ఎక్కువ తింటారని పరిశోధకుడు కనుగొన్నారు. బరువు తగ్గడానికి తరచుగా తినడం మంచిదనే వాదనకు బలమైన ఆధారాలు లేవు. కాలేయం దెబ్బతినకుండా ఉండటానికి మీరు కాఫీ తాగవచ్చు..కేవలం ఆరు పూటలా తింటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని కాదు. కేవలం మూడు పూటలా తింటే ఆకలి ఎక్కువవుతుందని, అతిగా తినేలా చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే వాస్తవిక నిరీక్షణ. బరువు తగ్గడానికి వివిధ విధానాలు ఉన్నాయి. కానీ అన్నీ మీ జీవనశైలికి



సరిపోవు. మీరు చాలా మార్పులు చేయాల్సిన చోట ఏదైనా చేయాలని ఎంచుకుంటే, మీరు విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.మీకు 9 నుండి 5 ఉద్యోగం ఉంటే, ప్రతి రెండు నుండి మూడు గంటలకు తినడం కష్టం. బరువు తగ్గడానికి, మీ క్యాలరీల సంఖ్యను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీరు రోజుకు ఆరు లేదా మూడు పూటలు తిన్నా పర్వాలేదు, మీ కేలరీలను సమాన భాగాలుగా విభజించి బరువు తగ్గడానికి కట్టుబడి ఉండండి.

# వారానికి 4 రోజులు ఉప్పు, కొబ్బరి నూనె కలిపి ముఖానికి రాసుకుంటే, మీ స్కిన్ బ్రైట్‌గా మెరిసిపోతుంది..



అందం సందిగ్ధతలు ఎల్లప్పుడూ సవాలుగా ఉంటాయి. దీనిని నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ తాము చేయగలిగినదంతా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ఈ స్థితిలో ఉప్పు మరియు కొబ్బరి నూనె సహజం. రెండింటినీ కలిపి మనం వాడుకోవచ్చు. అందం సమస్యలతో బాధపడేవారిలో అనేక రకాల అసౌకర్యాలు ఉంటాయి. అందువల్ల, కొబ్బరి నూనె మరియు ఉప్పు తరచుగా ఈ పరిస్థితులకు చికిత్స చేయడానికి మరియు బ్లాక్ హెడ్స్ వంటి పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. కొద్దిగా కొబ్బరి నూనెను పొడి ఉప్పుతో కలిపి ముఖానికి అప్లై చేయడం వల్ల అనేక చర్మ సమస్యలకు చికిత్స చేస్తుంది. దీని వల్ల ఎలాంటి బ్యూటీ బెనిఫిట్స్ ఉన్నాయో చూద్దాం. ఎలా సిద్ధం చేయాలి బ్యూటీ కేర్ కోసం వల్నరబుల్ స్టేట్ లో ఉప్పును ఎలా వాడాలి అన్నది ప్రశ్న.అందుకు ముందుగా ఉప్పు తీసుకుని కొబ్బరినూనెలో కలపాలి. దీనికి కొద్దిగా నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు. దీన్ని ముఖానికి స్క్రబ్బర్‌లా ఉపయోగించాలి. ఇప్పుడు మీరు ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి ఉపయోగించవచ్చు. ఈ 5 స్టెప్పులతో ముఖం మెరుస్తుంది; చర్మం మెరిసేలా చేయడానికి చర్మం మెరిసేలా చేయడానికి ఉప్పు మరియు నూనెను ఉపయోగించవచ్చు. దీన్ని పైన చెప్పిన విధంగా చర్మంపై మిక్స్ చేసి మెడ, ముఖం అంతా అప్లై చేయాలి. పదిహేను నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. ఇది అకాల వృద్ధాప్యంతో పోరాడటానికి మరియు చర్మం యొక్క ప్రకాశాన్ని మరియు టోన్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖంలో సన్నని చర్మ రంధ్రాలు అందానికి అవరోధమా? ఇక్కడే పరిష్కారం ఉంది షేవింగ్ లోషన్‌కు బదులుగా షేవింగ్ లోషన్‌కు బదులుగా కొబ్బరి నూనె మరియు పొడిని ఉపయోగించవచ్చు. షేవింగ్ లోషన్ ఉపయోగించినప్పుడు, ఇది మీ ముఖానికి ఇచ్చే దానికంటే ఎక్కువ ఉప్పు మరియు కొబ్బరి నూనెను ఇస్తుంది. ఇది ముఖంపై ఉన్న మృతకణాలను వదిలించుకోవడానికి సహాయపడుతుంది. అందుకే ముఖానికి కొద్దిగా అప్లై చేయడం వల్ల చర్మానికి మరింత మెరుపు కూడా వస్తుంది. షేవింగ్ చేసిన తర్వాత దాన్ని ఉపయోగించేందుకు ప్రయత్నించండి.టీ లేదా కాఫీకి ముందు ఒక గ్లాసు



నీరు త్రాగాలి ఎందుకో తెలుసా? బ్లాక్ హెడ్స్ ను తొలగిస్తుంది బ్లాక్ హెడ్స్ చర్మానికి ఎప్పుడూ ఇబ్బంది కలిగిస్తాయి. దీనిని పరిష్కరించడానికి మనం ఈ ఉప్పు మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. బ్యూటీ పార్లర్‌కి వెళ్లకుండా ఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకోసం రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనెలో కాస్త ఉప్పు కలిపి ముఖానికి రాసుకోవాలి. మసాజ్ బాగా ఉండాలి. ఆ తర్వాత ఉదయాన్నే నిద్రలేచి చల్లటి నీటితో ముఖం కడుక్కోవచ్చు. ఇది బ్లాక్ హెడ్స్ ను త్వరగా వదిలించుకోవడానికి సహాయపడుతుంది. రెండు లేదా మూడు ఉపయోగాల తర్వాత మీరు తేడాను గమనించవచ్చు. నెయిల్ క్యూటికల్స్ మెత్తబడతాయి కొబ్బరి నూనె పొడి క్యూటికల్స్ తొలగించడానికి సహాయపడుతుంది. కొబ్బరినూనె, ఉప్పు కేవలం రెండు వారాల్లోనే గోళ్లపై అద్భుతాలు సృష్టిస్తాయి. ఈ రెండింటిని మిక్స్ చేసి పరిస్థితులను పరిష్కరించడానికి ఇది సహాయపడుతుంది. అందువల్ల, అటువంటి పరిస్థితులను పరిష్కరించడానికి ఇది ఉత్తమం. స్ట్రెచ్ మార్క్స్ పోతాయి శరీరంపై కొవ్వు నిల్వలు తరచుగా స్ట్రెచ్ మార్క్స్ వంటి పరిస్థితులకు దారితీస్తాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. అరగంట తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవచ్చు. అందువల్ల, అటువంటి పరిస్థితులను పరిష్కరించడానికి ఇది సహాయపడుతుంది. తొడలు, చేతులు మరియు కడుపుపై??అటువంటి మచ్చలు అన్నీ ఉన్నాయి. వాటన్నింటినీ తొలగిస్తున్నారు. మృదువైన చేతి అందం సంరక్షణలో అనేక రకాల ఇక్కట్లు ఉన్నాయి. చేతుల అందంపై చాలా శ్రద్ధ పెట్టాలి.





# సినిమా



# 'వార్ 2' రొటీన్ మూవీ కాదు..




హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ముఖ్య పాత్రల్లో నటించిన 'వార్ 2' సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు భారీగా పెరుగుతూ వస్తున్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా వార్ 2 ఉండబోతుందని తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తే అనిపిస్తోంది. నిజంగా వార్‌ను కళ్ల ముందుకు తీసుకు వచ్చే విధంగా దర్శకుడు అయాన్ ముఖర్జీ సినిమాను రూపొందించినట్లు విజువల్స్ ఉన్నాయి. ముఖ్యంగా హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌ల మధ్య ఉండే ఫైట్ మరో లెవల్ అన్నట్లుగా ఉంటుందని అనిపిస్తోంది. ఆ ఫైట్‌కి సంబంధించిన విజువల్స్ ఎక్కువగా టీజర్‌లో లేవు అయినా కూడా చూపు తిప్పనివ్వకుండా ఆ యాక్షన్ సీన్ ఉంటుందనే నమ్మకంను అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం 'వార్ 2' సినిమా రెగ్యులర్ కమర్షియల్ ఫార్మట్‌లో ఉండదట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో కేవలం రెండు పాటలు మాత్రమే ఉంటాయని, అందులో ఒకటి హృతిక్ రోషన్, కియారా అద్వానీ కాంబోలో సాగే రొమాంటిక్ నెంబర్ కాగా, రెండోది హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబోలో ఉండే పార్టీ సాంగ్. ఈ రెండు పాటలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. సాధారణంగా రొటీన్ కమర్షియల్ సినిమాల్లో ఐదు, ఆరు పాటలు ఉంటాయి, నాలుగు ఫైట్లు ఉంటాయి. కానీ ఈ సినిమాలో కేవలం రెండు పాటలు మాత్రమే ఉంటాయని తెలిసి పోయింది. అయితే యాక్షన్ సన్నివేశాలు మాత్రం ఎక్కువ ఉంటాయట. వార్-2తో ఎలాంటి హిట్ కొడతారో సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం 'వార్ 2' సినిమాలో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 5 భారీ యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయట. ఒకటి భారీ ఛేజింగ్ సీన్ ఉంటుందట. మొత్తంగా ఆరు యాక్షన్ సీన్స్‌తో వార్ 2 సినిమా ఫుల్ ఆఫ్ యాక్షన్ మూవీగా ఉంటుందని మేకర్స్ నుంచి సమాచారం అందుతోంది. ఈమధ్య కాలంలో యాక్షన్ సినిమాలకు, ముఖ్యంగా సౌత్ హీరోలు నటించిన యాక్షన్ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తుంది. అందుకే ఈ సినిమా కూడా తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో వార్ 2 సినిమా గురించి కుప్పలు తెప్పలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీన్స్ పై హైప్ పెంచే విధంగా ఓ రేంజ్‌లో ప్రచారం జరుగుతోంది. హీరోయిన్‌కి రియల్ గాయం! వార్ 2 సినిమాతో పాటు ఎన్టీఆర్ కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. వార్ 2 సినిమా ఈ ఏడాదిలో విడుదల కానుండగా ఎన్టీఆర్ నటిస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల ఉండే అవకాశం ఉంది. నేడు ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా వార్ 2 నుంచి టీజర్ విడుదల కాగా మంచి స్పందన లభించింది. ఇక ప్రశాంత్ నీల్ ఒక పోస్టర్‌ను విడుదల చేసి శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ రెండు సినిమాలతో ఎన్టీఆర్ పాన్ ఇండియా రేంజ్‌లో భారీ ఎత్తున






# రకుల్ రిటైర్మెంట్ తీసుకోదంట!



రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ కెరీర్ అనంతరం అమ్మడు బాలీవుడ్ టార్గెట్ గా సినిమాలు చేస్తోంది. మధ్యలో కోలీవుడ్ లో అవకాశాలు వస్తే అక్కడా సినిమాలు చేస్తోం ది. ఇప్పటికే అమ్మడి కెరీర్ ప్రారంభమై 15 ఏళ్లకు పైగా పూర్తయింది. బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీని ప్రేమించి వివాహం చేసుకుంది. అయినా సినిమాలకు మాత్రం నో‌బ్రేక్ అంటూ కంటున్యూ అవుతుంది. కెరీర్ పరంగా భర్త నుంచి పూర్తి సహకారం ఉండటంతోనే సంతోషంగా కొనసాగుతుంది. ఏ నటికైనా ఏదో ఒక దశలో రిటైర్మెంట్ తప్పదు. కానీ రకుల్ డిక్షనరీలో మాత్రం ఎలాంటి రిటైర్మెంట్ లేదంటోంది. జీవితాంతం సినిమాలు చేస్తూనే ఉంటానని తెలిపింది. సినిమాల నుంచి ఏ దశలోనే రిటైర్మెంట్ తీసుకోనని అంటోంది. వయసు అనేది కేవలం నెంబర్ మాత్రమేనని...దాన్ని చూసి పనిచేయడం తగ్గించుకోవాలి అనే దాన్నినమ్మనంటోంది. వార్-2తో ఎలాంటి హిట్ కొడతారో? 'ఇండస్ట్రీకి చాలా ఆశలతో వచ్చాను. సినిమా ప్రారంభించిన కొత్తలో కొన్నేళ్లు మాత్రమే ఒక అమ్మాయి హీరోయిన్ గా రాణించగలదని అన్నారు కొందరు. కానీ ఇప్పుడా పరిస్థితులు మారుతున్నాయి. అద్భుతంగా పని చేసినన్ని రోజులు వయసుతో సంబంధం లేకుండా పరిశ్రమలో రాణించే అవకాశం ఉంటుంది' అని తెలిపింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ 34 ఏళ్లు. ఇండస్ట్రీలో ఇంకా చాలా కెరీర్ ఉంది. 2009లో గల్లి అనే కన్నడ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. రెండేళ్లకు 'కెరటం' అనే తెలుగు సినిమాలో నటించింది. ఏడాది గ్యాప్లో తమిళ్ లోనూ లాంచ్ అయింది. అక్కడ రెండు..మూడు సినిమాలుచేసిన అనంతరం 'వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ 'సినిమాలో ఛాన్స్ వచ్చింది. ఈ సినిమా నుంచి విజయం సాధించడంతో రకుల్ నటిగా బిజీ అయింది.

# ఎన్టీఆర్ సాధించిన ఘనతలెన్నో..



యంగ్ టైగర్ ఎన్టీఆర్. టాలీవుడ్ లో ఈ పేరు ఓ సెన్సేషన్. స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరును పెట్టుకోవడమే కాకుండా ఆయన పేరుని నిలబెట్టడానికి ప్రతీ క్షణం ప్రయత్నించే నటుడు జూ. ఎన్టీఆర్. బ్రహ్మర్షి విశ్వామిత్ర సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా ఓ చిన్న రోల్ చేసి సీనియర్ ఎన్టీఆర్ కంట్లో పడి, ఈ అబ్బాయి మంచి నటుడు అవుతాడని సీనియర్ ఎన్టీఆర్ దీవెనలు అందుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత 14వ ఏట గుణ శేఖర్ దర్శకత్వంలో బాల రామాయణం సినిమా చేశాడు. నిన్ను చూడాలని సినిమా తో హీరోగా తన కెరీర్ ను మొదలు పెట్టిన ఎన్టీఆర్ ఆ తర్వాత రామోజీరావు సిఫారసుతో రాజమౌళితో కలిసి స్టూడెంట్ నెం.1 అనే సినిమా చేసి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఆ సినిమాతో తనలోని టాలెంట్ ను మొత్తం బయటపెట్టిన ఎన్టీఆర్, తనను తాను మంచి హీరో మెటీరియల్ గా ప్రూవ్ చేసుకున్నాడు. ఎన్టీఆర్ మాస్ హీరో అని కెరీర్ కొత్తల్లోనే తెలిసేలా చేశాడు. చాలా చిన్న ఏజ్ లోనే ఆది, సింహాద్రి సినిమాలను చేసి అతనిలోని మాస్ ను బయటకు తీసి రికార్డులు సృష్టించాడు. అలా 20 ఏళ్లు వచ్చే సరికే ఎన్టీఆర్ కు క్రేజ్ విపరీతంగా పెరిగింది. వార్-2తో ఎలాంటి హిట్ కొడతారో? 2011లో లక్ష్మి ప్రణతిని పెళ్లి చేసుకుని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన తారక్ కు ఇప్పుడు ఇద్దరు కొడుకులు. అభయ్ రామ్, భార్గవ్ రామ్. కుటుంబం అంటే ప్రాణమిచ్చే ఎన్టీఆర్ ఎన్నోసార్లు తన ఫ్యామిలీనే తనకు బలమని చెప్పిన సందర్భాలున్నాయి. అయితే కెరీర్లో ఎంత సక్సెస్ అయినప్పటికీ హరికృష్ణ రెండో భార్య సంతానమనే కారణంతో నందమూరి ఫ్యామిలీ ఎన్టీఆర్ ను ముందునుంచి కాస్త దూరం పెడుతూనే వచ్చింది. కానీ ఆ తర్వాత నందమూరి ఫ్యామిలీ కూడా ఎన్టీఆర్ ను దగ్గరకు తీసుకుంది. అందుకే 2009 ఎలక్షన్స్ లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేసి ఎంతోమంది జనాన్ని ఆకట్టుకున్నాడు. ప్రచారం టైమ్ లో ఎన్టీఆర్ స్పీచులు విని ఆశ్చర్యపోని వాళ్లు లేరంటే అతిశయోక్తి లేదు. తాత స్వర్గీయ నందమూరి తారక రామారావును తలపించేలా 25 ఏళ్ల వయసులో ఎన్టీఆర్ బహిరంగంగా స్పీచులు చెప్పడం అందరినీ అబ్బురపరిచాయి. ప్రచారం చేసి తిరిగి వస్తుండగా ఎన్టీఆర్ కారుకు యాక్సిడెంట్ అవడంతో తీవ్రంగా గాయపడిన ఎన్టీఆర్ దాన్నుంచి కోలుకోవడానికి చాలానే టైమ్ పట్టింది.ఆ తర్వాత 2010లో అదుర్స్ అనే సినిమాతో తనలోని కామెడీ యాంగిల్ ను బయటపెట్టి ఆ సినిమాతో ఆడియన్స్ ను విపరీతంగా మెప్పించాడు. అచ్చు బ్రాహ్మణుడిలా కనిపించి, ఆ పంచెకట్టు,ఆ వేషధారణ, భాష అన్నింటిలోనూ ఎంతో పర్ఫెక్ట్ అనిపించుకున్నాడు. ఇప్పటికీ టాలీవుడ్‌లోని టాప్ 10 కామెడీ సినిమాల్లో అదుర్స్ సినిమా కచ్చితంగా ఒకటిగా నిలుస్తుందంటే దానికి కారణం అందులో ఎన్టీఆర్ నటించిన విధానమే. మధ్యలో కొన్ని వరుస ఫ్లాపులు వచ్చినప్పటికీ నటుడిగా మాత్రం ఎన్టీఆర్ ఎప్పుడూ ఓడిపోయింది లేదు. కానీ టెంపర్ సినిమా తర్వాత నుంచి మాత్రం ఎన్టీఆర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోయింది. టెంపర్ తర్వాత నుంచి ఎన్టీఆర్ తన స్క్రిప్ట్స్ విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటూ సినిమాలు చేసుకుంటూ వరుస హిట్లు అందుకుంటూ వెళ్తున్నాడు. నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, జై లవకుశ, అరవింద సమేత వీర రాఘవ, ఆర్ఆర్ఆర్, దేవర సినిమాలతో తన క్రేజ్ ను, మార్కెట్ ను విపరీతంగా పెంచుకుంటూ పోతున్నాడు. అప్పటివరకు దేశానికే పరిచయమైన ఎన్టీఆర్ యాక్టింగ్, ఆర్ఆర్ఆర్ తర్వాత ఇంటర్నేషనల్ లెవెల్ లో గుర్తింపు పొందింది. ఎన్టీఆర్ కు జపాన్ లో కూడా ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. అందుకే జపాన్ కు కూడా వెళ్లి తన సినిమాను ప్రమోట్ చేసి వస్తుంటాడు ఎన్టీఆర్. ఆర్ఆర్ఆర్ సినిమాతో తిరుగులేని మార్కెట్ ను సంపాదించుకున్న ఎన్టీఆర్, ఇప్పుడు వార్2 సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వడమే కాకుండా ఆ సినిమాలో హృతిక్ రోషన్ తో కలిసి నువ్వా నేనా అంటూ పోటీ పడి నటించనున్నాడు. ఎన్టీఆర్ స్టామినా ఏ రేంజ్ లో ఉందో చెప్పడానికి దేవర సినిమా చాలు.

# తమ్ముడుకి దిల్ రాజు మెరుగులు..!

దిల్ రాజు బ్యానర్ నుంచి ఒక సినిమా వస్తుంది అంటే ఆ సినిమాకు అన్నీ తానై చూసుకుంటాడు దిల్ రాజు. కథ విని ఓకే చేసినప్పటి నుంచి షూటింగ్ లో ప్రతిదీ ప్రత్యేకంగా చూస్తాడు. అంతేకాదు సినిమా అవుట్ పుట్ ని కూడా అంచనా వేస్తాడు. ఎడిటింగ్ రూం లో ఫైనల్ మిక్సింగ్ లో రిలీజ్ ముందు ప్రమోషన్స్ ఇలా దిల్ రాజు అంటే నిర్మాతగా కాదు సినిమాకు అన్ని క్రాఫ్ట్స్ లో పనిచేసే ఒక టెక్నీషియన్ గా ఉంటాడు. ఎందుకంటే డబ్బులు పెట్టేది తనే కాబట్టి ఆయన అంత జాగ్రత్త పడటంలో తప్పులేదు. ఒశ్రీబనీ ఖీవజీట - జక్కన్నను కదిలించి, నవ్వించిన చిన్న సినిమా ప్రస్తుతం దిల్ రాజు బ్యానర్ లో కొన్ని ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ సినిమాలు వస్తున్నాయి. అందులో నితిన్ హీరోగా వస్తున్న తమ్ముడు కూడా ఉంది. దిల్ రాజు బ్యానర్ లో ఆస్థాన దర్శకుడు అయిన వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో తమ్ముడు సినిమా వస్తుంది. ఈ సినిమా విషయంలో దిల్ రాజు చాలా నమ్మకంగా ఉన్నాడు. సినిమాలో నితిన్ తో పాటు ఒకప్పటి హీరోయిన్ లయ కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుంది. సినిమాలో మేజర్ హైలెట్స్ లో ఆమె రోల్ కూడా ఒకటని అంటున్నారు. వార్-2తో ఎలాంటి హిట్ కొడతారో? తమ్ముడు సినిమా నుంచి రీసెంట్ గా ఒక స్పెషల్ టీజర్ రిలీజైంది. అందులో పాత్రలను పరిచయం చేసి సినిమా ఎలా ఉండబోతుందో అని రుచి చూపించారు. ఐతే దిల్ రాజు ఈ సినిమా మీద స్పెషల్ ఫోకస్ చేస్తున్నారని తెలుస్తుంది. సినిమా దాదాపు పూర్తి కాగా దిల్ రాజు తుది మెరుగులు దిద్దుతున్నారని తెలుస్తుంది. నితిన్ ఈమధ్య సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి కాబట్టి తమ్ముడు సినిమాతో దిల్ రాజు. అందులో భాగంగానే సినిమాని ప్రత్యేక శ్రద్ధతో తెరకెక్కిస్తున్నారట. నితిన్ కూడా తమ్ముడు సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడని తెలుస్తుంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**